ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—72137
Office: Three Lines—72131
Regd. No. H/SD-6
Largest Circulated Telugu Daily Published From The Capital

ఉచిత నేత్ర పరీక్ష
... నేత్రవైద్యులు మీ వంటిం
పరీక్షించి మీ హామీలో సరిపడే
అద్దములను మీకు ఇవ్వగలరు
మరియు
... కంటి అద్దాలు ... పరకు
ఆప్టికల్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

చలిని మీదికి చేర్చనీయకండి
• స్వెట్టర్లు • జర్కిన్లు
• దుప్పట్లు • షాల్స్
పురుషులకు • స్త్రీలకు • పిల్లలకు
సరియు నాణ్యమైన అల్లికలు లభిస్తాయి.
బూల్ చంద్ అండ్ కంపెనీ
అబిడ్స్ రోడ్, హైదరాబాదు, ఫోన్: 28288
(Khan & Sons)

113714

సంపుటి : 15 సంచిక 54 • సికిందరాబాద్ 25—11—1974 సోమవారం • 4 పేజీలు : 18 పైసలు

వాగ్దానాల అమలు, పార్టీ పునరుజ్జీవనం లక్ష్యంగా కాంగ్రెస్ 13 సూత్రాల కార్యక్రమం

అగ్రనాయకుల సమావేశంలో ఆమోదం

న్యూఢిల్లీ నవంబర్ 24 (పి.టి.ఐ) కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు ఇక్కడికి 150 కిలో మీటర్ల దూరంలో నారోరాలో గత మూడు రోజులుగా సమావేశమై పార్టీ పునరుజ్జీవనానికి పథకాలిచ్చిన వాగ్దానాల పరిపూరికి 13 సూత్రాల కార్యక్రమాన్ని సిద్ధపరచారు.

అంతకుముందు కేంద్ర మంత్రులు శ్రీయుతులు కె.డి మాలవీయ, డి. పి. ధార్ రూపొందించిన ముసాయిదాపై నిర్మాణ మాటంగా చర్చలు జరిగాయి.

గ్రామీణ పేద ప్రజానీకాన్ని వ్యవస్థీకృత మెనర్చడానికి సంబంధించిన ఒక ముసాయిదాను శ్రీ భగవతి, పంచాయితీ ఏర్పాట్లపై మరో ముసాయిదాను శ్రీ టి.ఏ పాయే కూడా చర్చకోసం సమర్పించారు.

మూడురోజుల శిబిరం కార్యక్రమాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి కే బారువా సమీక్షిస్తూ 13 సూత్రాల కార్యక్రమాన్ని ప్రకటించారు

పార్టీ నాయకులందరూ ఈ కార్యక్రమాన్ని సమర్థించారు. చర్చలు, సమాలోచనలు రహస్యంగా జరిగాయి దేశరాజకీయ ఆర్థిక స్థితిగతులపై పార్టీ అగ్రనాయకులు ఈశిబిరంలో చర్చలు జరిపారు

ఏ ఐ సి.సి. ప్రతినిధి ఒకరు శిబిర కార్యకలాపాలను గూర్చి పత్రికలకు వివరిస్తూ పరిశీలనలు సి పి ఎల్ సహాయ మంత్రి శ్రీ టి.ఏ. పాయే ప్రత్యేక యాజమాన్యంలో పంచాయితీ సంస్థ స్థాపన గురించి ఒక ముసాయిదా పథకాన్ని రూపొందించగలరని తెలిపారు

పథకాన్ని అమలుపరచే బాధ్యతకూడా ఆయనకే అప్పగించారు. ఈ పథకం కొన్ని ప్రధానమైన జీవితావసర వస్తువులను ప్రభుత్వ వ్యవస్థద్వారా పంపిణీ చేస్తారు

కొనుగోలుదారులను ప్రతిఘటనకు సిద్ధపరచడం, అక్రమ నిల్వలను వెలికి తీయడం, బ్లాక్‌మార్కెటీర్లు, స్మగ్లర్లమీద నిగా వుంచడం మొదలైన కార్యక్రమాలను కూడా శిబిరంలో తీసుకున్నారు.

రాష్ట్రాల్లో ఈ సంవత్సరాంతంలోగా జిల్లాతో 75 ఫిబ్రవరి 15 లోగా శిబిరాలు నడుపాలని కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రజాస్వామిక రక్షణకై యువజనుల ప్రదర్శనలు ఏర్పాటు చేయాలనికూడా నిర్ణయాలు గైకొన్నారు

హిందుస్థాన్ సమాచార్ ఇంకా క్రింది విధంగా తెలుపుతున్నది

సర్వోదయనాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సాగిస్తున్న ఉద్యమాన్ని ప్రతిగటించాలని నేడు ఇక్కడ రహస్య సమాలోచనలు జరిపిన కాంగ్రెసు అగ్రనాయకులు దృఢసంకల్పం వ్యక్తం చేశారు శ్రీ జయప్రకాశ్ ఉద్యమాన్ని ఎదుర్కొనాలనే అగ్రనాయకుల సంకల్పం కాంగ్రెసుపార్టీ భవిష్యత్తుకు హానికరమని యంగ్‌టర్క్స్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ చెప్పినట్లు తెలుస్తోంది.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బారువాతో సహ పలువురు నాయకులు నేడు ఢిల్లీ తిరిగి వెళ్ళారు

"మూడునెలల కార్యక్రమం" ప్రకటం పేదవారికి. వెనుకబడిన తరగతుల

(మిగతా 2వ పేజీలో)

ఇసుకను గాజురాయిగా మార్చినఅణుప్రయోగం

హూనా, నవంబర్ 24 (పి.టి ఐ)

ఇదివరకు రాజస్థాన్‌లో జరిపిన అణుశక్తి ప్రయోగంవల్ల ఎడారి ఇసుక గాజురాయి (క్వార్ట్జ్) క్రింద మారిపోయినట్టు భాభా అణుశక్తి పరిశోధనా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ రాజారామన్న నిన్న ఇక్కడ తెప్పారు

హూనా విశ్వవిద్యాలయంలో మాట్లాడుతూ, ప్రయోగం జరిగినచోట గాజురాయి తయారై అందులో రేడియో ధార్మిక ప్రభావం కనిపించినదని ఆయన అన్నారు ప్రయోగం జరిగినప్పుడు పదికోట్ల డిగ్రీల వేడి జనించి, అక్కడి ఇసుక యావత్తు గాజురాయి క్రింద మారిపోయిందని ఆయన వివరించారు

బీహార్ ఉద్యమంతో ఆర్.ఎస్.ఎస్. సంస్థకు ప్రమేయం లేదు

సర్సంఘ్ చాలక్ దేవరస్ ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 24

ఆర్.ఎస్ ఎస్. గుజరాత్, బీహార్ ఉద్యమాల్లో పాల్గొంటున్నదన్న విమర్శను సంగ్ సర్‌సంఘ్‌చాలక్ శ్రీ బాలాసాహేబ్ దేవరస్ నేడిక్కడ ఖండించారు

ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణతో ఉంటారని వారిని ఆరాధక భావంతోనూ, సేవభావ, ఆసక్తి ప్రోత్సాహీయడమేనని ఆయన అన్నారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ బాలాగొప్ప నాయకుడని ప్రజలు ఆయనపట్ల శక్తివిశ్వాసాలు కలిగిఉన్నారని శ్రీదేవరస్ అన్నారు. ఆయన గాంధీ గుర్తూజీ వినోబాజీవంటి మహర్షుల కోవకు చెందినవారని, వారు అధికారాన్ని కోరకుండా ప్రజలపట్ల ప్రభుత్వానికిగల బాధ్యతలను గుర్తుచేస్తూ ఉండడానికి ఈ ప్రపంచంలోకి వచ్చారని ఆయన అన్నారు.

ఇంఫాల్ నుండి కేరళవరకు దేశమంతటా ఆర్.ఎస్.ఎస్. వ్యాపించిందనికూడా ఆయన అన్నారు.

హంగెరీ ప్రధాని నగరానికి రాక

హైదరాబాద్, నవంబర్ 24 (పి. టి. ఐ.)

భారతదేశంలో పర్యటిస్తున్న హంగెరీ ప్రధాని జెనాపాక్ నేడు మధ్యాహ్నం ఇక్కడకు వచ్చినపుడు బేగంపేట విమానాశ్రయంలో ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు స్వాగతం చెప్పారు

హంగెరీ ప్రధాని సాయంత్రం సాలార్ జంగ్ మ్యూజియమ్ సందర్శించారు.

ఆయన రేపు హెచ్. ఎం. టి. వాచ్ ఫ్యాక్టరీ సందర్శించి, రేపు మధ్యాహ్నం బొంబాయి వెడతారు

ఢిల్లీలో వీధోకాలు

హంగెరీ ప్రధాని నేడు ఉదయం ప్రత్యేక విమానంలో ఆగ్రాకు బైల్దేరేముందు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ మరికొందరు మంత్రులు, దౌత్య ప్రతినిధులు ఆయనకు వీడ్కోలు చెప్పారు. సాయుధబలాల సభ్యులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు.

తెలుగు టైప్ రైటర్ల కొనుగోలుకు 15 లక్షల మంజూరు

ఒమ్మం, నవంబర్ 24 (పి టి ఐ)

ప్రభుత్వ కార్యాలయాలలో ఉపయోగించడానికై తెలుగు టైప్‌రైటర్లు కొనుగోలుచేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరానికి 15లక్షల రూపాయలు మంజూరు చేసిందని రాష్ట్ర అధికార భాషా కమిషన్ సభ్యుడు శ్రీ టి. నాగేశ్వరరావు చెప్పారు తెలుగు టైప్‌రైటర్ల కొనుగోలు కోసం ప్రభుత్వం వచ్చే సంవత్సరం మరి 15లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని కూడా ఆయన చెప్పారు

అధికారభాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, కమిషన్ ఇతర సభ్యులు నిన్న ఇక్కడ జిల్లా అధికారులతోను, అనధికారులతోను చర్చలు జరిపారు

బ్రిటిష్ విమానంలోని బందీలలో మరి నలుగురి విడుదల

టునిస్, నవంబర్ 24 (రాయిటర్)

అరబ్ గెరిల్లాలు బలవంతంగా ఇక్కడకు మళ్ళించుకువచ్చిన బ్రిటిష్ విమానంలో నిర్బంధించిఉన్నవారిలో మరి నలుగురిని నేడు విడుదల చేశారు. ఆ విమానంలో ఇంకా 25మంది బందీలుగాఉన్నారు వారిలో ఐదుగురు భారతీయులు ఉన్నారు. లండన్‌లో బ్రిటిష్ ఎయిర్‌వేస్ కార్యాలయం ప్రకటించింది

రబ్బీపంటకాలంలో అధికోత్పత్తిని ప్రోత్సహించడానికి కార్యక్రమం

ఎరువుల సరఫరాకు, పరపతి సౌకర్యాలకు ఏర్పాట్లుచేసినట్టు చొక్కారావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24

రాష్ట్రంలో రబ్బీ పంటవల్ల అధిక దిగుబడిని సాధించడానికి ప్రభుత్వం భారీ ఎత్తున చర్యలు ప్రారంభించినట్టు వ్యవసాయ, రవాణా శాఖల మంత్రి శ్రీ చొక్కారావు నేడు ఇక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు

అధికోత్పత్తికి గాను రైతాంగానికి కావలసిన ఎరువులు ముందులైన వాటినివారు వుండే చోటనే లభింప చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు కావించినట్టు మంత్రి ప్రకటించారు. ఇతరత్రా ఏవైనా ఇబ్బందులు వస్తే వాటిని ఎక్కడికక్కడే నిర్ణయంతీసుకొని పరిష్కరించ వలసిందిగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. రబ్బీ పంట కోసం రైతులకు వచ్చే నెలారంభంలోగానే సగం ఎరువుల్ని సరఫరా చేస్తారు. విద్యుచ్ఛక్తి కొరతగానీ, డీసెల్‌ఆయిల్ అసౌకర్యంగానీ లేకుండా శద్ధ వహిస్తారు వివిధ మంత్రిత్వ శాఖలమధ్య ఇందుకు సంబంధించిన కార్యక్రమాలను సమన్వయ పరుస్తారు ఈ కార్యక్రమాలు ఆశించిన ఫలితాలు నివ్వకపోతే కలెక్టర్లు బాధ్యత వహించ వలసి వుంటుందని మంత్రి ప్రకటించారు

కేంద్ర ప్రభుత్వం కిందటి బరిపంట కాలానికి లక్ష 88వేల టన్నుల ఎరువుల్ని కేటాయించిందని, ఇందులో లక్ష 24వేల టన్నుల్ని సరఫరా చేసిందని ఆయన వివరించారు.

[illegible] చిన లక్ష 65 వేల టన్నులను వచ్చే జనవరి నెలాఖరులోగా సరఫరా చేయవలసి వుంది రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన ప్రత్యేక రబ్బీపంట కార్యక్రమానికిగాను కేంద్రం మరో 24 వేల టన్నుల ఎరువుల్ని మంజూరు చేసింది. మొత్తం 8 లక్షల ఎకరాలలో వరి పండిస్తారు. మరో లక్షన్నర ఎకరాలలో వేరుశెనగ వేస్తారు. ఈ తూమాలు గుంటూరు, నల్లగొండ జిల్లాలలో వున్నాయి.

కేంద్ర రుణసహాయం

రైతులకు రుణాలు ఇవ్వడానికిగాను కేంద్ర ప్రభుత్వాన్ని స్వల్పకాల రుణంగా పన్నెండు లక్షల రూపాయలు అడిగానని, కేంద్రం ఇటీవలే ఒక కోటి రూపాయలు విడుదలచేసి మొత్తం 8 కోట్లు ఇవ్వడానికి అంగీకరించిందనీ మిగతా మొత్తాన్నికూడా ఇవ్వవలసిందిగా కేంద్రాన్ని గట్టిగా కోరుతున్నామనీ మంత్రి అన్నారు.

శ్రీ చొక్కారావు నేడు ఢిల్లీ వెళ్ళి కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌ను మరికొందరు కేంద్రమంత్రులను ఇతర వున్నతాధికారులను కలుసుకొంటారు. రుణాల విషయమే కాకుండా ఇంకా రాష్ట్ర వ్యవసాయానికి సంబంధించిన ఇతర సమస్యలను కూడా చర్చిస్తారు రాష్ట్రంలో పేరుకుపోయిన ప్రతి నిల్వలను కాటన్ కార్పొరేషన్ వారు కొనాలని, ప్రతిక్షేత్రన్యాయమైన ఒక కనీసధర నిర్ణయించాలనీ ఆయన కోరుతారు. గుంటూరు, ప్రకాశం జిల్లాలలో గత రెండు మూడు సంవత్సరాలుగా ప్రతివేసవిలోనూ కొత్తగా గిన్నింగ్ మిల్లులు, ప్రెస్సింగ్ కర్మాగారాలు ఏర్పడ్డాయి ఈ ప్రాంతంలో పొడిసెనగ ప్రతినూనె మొదలైనవి తయారు చేసే కర్మాగారాలను స్థాపించడానికి పథకాలను రూపొందిస్తున్నట్టు శ్రీ చొక్కారావు ప్రకటించారు

గత 1973-74 సంవత్సరంలో 88 లక్షల 81 వేల టన్నుల మేరకు ఆహార ధాన్యాల వుత్పత్తి జరిగింది. ఇంతమొత్తంలో ధాన్యంఉత్పత్తి ఇదివరకెన్నడూ జరగలేదు. ఇందులో 58 లక్షల 50 వేల టన్నులు ధాన్యం, అంతకుముందు సంవత్సరం పండిన ధాన్యం 42 లక్షల 56 వేల టన్నులు మాత్రమే

గత సంవత్సరం నాలుగు లక్షల ఇరవై వేల టన్నులబియ్యాన్ని కేంద్ర నిధికోసం సేకరించారు.

పెద్ద కంపెనీలపై డివిడెండ్ల పరిమితుల ఆర్డినెన్స్ ప్రభావం

బొంబాయి నవంబరు 24 (పి.టి.ఐ)

ప్రయివేటు రంగంలో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలపై డివిడెండ్ల తాత్కాలిక పరిమితుల ఆర్డినెన్స్ ప్రభావం మూలధనం ఎక్కువగల కంపెనీలపై విశేషంగా కన్పిస్తున్నది

రిజర్వుబ్యాంకుగణాంకశాఖలోని కంపెనీల ఆర్థిక వ్యవహారాల విభాగంవారు ఇటీవల 1650 మధ్యరకం కంపెనీలు, పెద్ద కంపెనీలను సర్వే చేసినప్పుడు ఈ అంశం వెల్లడయింది

1972-73లో కంపెనీలు ప్రకటించిన డివిడెండ్లను పరిశీలించగా డివిడెండ్ల తాత్కాలిక పరిమితుల ఆర్డినెన్స్‌వల్ల 817 కంపెనీలు ఎక్కువ డివిడెండను ప్రకటించ వీలులేకపోయింది 69కోట్ల 84 లక్షలు కంపెనీల నిధులలో చేరాయి ఇవికాక 87 కంపెనీలు తమకు నష్టం వచ్చినా 9 కోట్ల 88లక్షల డివిడెండ్లను ప్రకటించాయి

1972-73లో సర్వేజరిపిన 1650 కంపెనీలు ప్రకటించిన మొత్తండివిడెండ్లు 165 కోటు ఈఆర్డినెన్స్‌వల్ల ఇంజనీరింగ్ పరిశ్రమ 15కోట్ల 67 లక్షలు కెమికల్స్ పరిశ్రమ 14కోట్ల 12 లక్షలు టెక్స్ పరిశ్రమ 7కోట్ల 65 లక్షలు సిమెంట్ పరిశ్రమ 8కోటు 95 లక్షలు సిల్కు రయాన్ పరిశ్రమ 8కోట్ల 77 లక్షలు ఇనుము ఉక్కు పరిశ్రమ 8కోట్ల 72లక్షల మేరకు డివిడెండ్లను తగ్గించి ప్రకటించాయి

418కంపెనీలు ప్రకటించిన డివిడెండ్లు ఆర్డినెన్స్ విధించిన పరిమితులకన్నా 10 కోట్ల 46లక్షలు తక్కువగానే ప్రకంపాయి ముందు సంవత్సరాలలో ఈకంపెనీలలో చాలాభాగం 12శాతం లేక మించి డివిడెండ్లను ప్రకటించవచ్చు.

1972-73లో సర్వేజరిపిన ఈ 1650 కంపెనీలు పదిశాతం తక్కువడివిడెండ్లను ఈఆర్డినెన్స్ పరిమితుల కారణంగా ప్రకటించ వలసి వచ్చింది.

1972-73లో కేంద్ర ప్రభుత్వ కంపెనీలలో 17 కంపెనీలపై ఈఆర్డినెన్స్ ప్రభావం పడింది. ఈవిధంగా పెట్టబడులకై లభించిన మొత్తం 5కోట్ల 88లక్షలు

వివిధ రాష్ట్రాలలో కమతాల పరిమితి చట్టాల సవరణ

న్యూఢిల్లీ, నవంబర్ 24 (పి టి. ఐ)

సవరించిన భూ సంస్కరణలచట్టాలను అన్ని రాష్ట్రాలు పూర్తిగా అమలు జరిపి నప్పుడు 40 లక్షల ఎకరాలకు పైగా భూమి పేదలకు పంపిణీ అవుతుందని అధికార అంచనాలు పేర్కొంటున్నాయి

కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ సవరించిన భూ సంస్కరణలను అమలు జరిపినవి ఇంతవరకు 57 వేల ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పంపిణీ చేసింది

మహారాష్ట్ర, అస్సామ్ మినహా మిగిలిన రాష్ట్రాలు భూ సంస్కరణచట్టాలు రూపొందించినవే ఆ రెండు రాష్ట్రాలు శాసనాలకు రాష్ట్రపతి అమోదముద్ర లభించవలసి వున్నది.

మహారాష్ట్రకమతాల పరిమితుల బిల్లు కొన్ని విషయాలలో కేంద్ర సూచనలకు భిన్నంగా వున్నది తగు మార్పులు చేయ వలసిందిగా కేంద్రం ఆ రాష్ట్రాన్ని కోరుతున్నది

నాగాలాండ్ మేఘాలయ రాష్ట్రాలలో భూమి చాలావరకు పుమ్మడి సోత్తుగా పరిగణించబడుతుంది గనుక శాసనాలేవీ చేయలేదు

15 లక్షల 50 వేల ఎకరాల భూమిని వివిధ రాష్ట్రాలు ఇంతవరకు పంపిణీ చేశాయి

అణ్వస్త్ర నిల్వల పరిమితిపై రష్యా, అమెరికాల అంగీకారం

బ్రెజ్నేవ్-ఫోర్డ్ శిఖరాగ్ర చర్చలపై ప్రకటన

మాస్కో, నవంబర్ 24 (పిటిఐ)

కీలక ఆయుధాల నిల్వలకుసంబంధించి నూతన ఒప్పందంలో విధించవలసిన పరిమితులపై సోవియట్ యూనియన్, అమెరికాల మధ్య నేడు అంగీకారం కుదిరింది కొత్త ఒప్పందంపై వచ్చే సంవత్సరం సంతకాలు జరుగకలవని ఇరు దేశాలు ఆశిస్తున్నాయి

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్, అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్‌మధ్య వ్లాడివాస్టక్‌లో జరిగిన శిఖరాగ్ర చర్చలలో అంగీకారం కుదిరింది. ఉద్రిక్తతల సడలింపు, ఆయుధోత్పత్తి పోని నివారణ కృషిలో ఇదొక గనవిజయమని ఉభయ పక్షాల వారు అభివర్ణించారు

రెండురోజులు జరిగిన బ్రెజ్నేవ్-ఫోర్డ్ శిఖరాగ్ర చర్చలలో యూరప్ భద్రత సైప్రస్, పశ్చిమాసియా సమస్యలపైకూడా చర్చించారు. కాని కొత్త పరిష్కార మార్గాలేవీ సూచించలేదు

ప్రపంచంలో అణ్వస్త్రాల వ్యాప్తి వల్ల ఉత్పన్నమయ్యే ప్రమాదం నివారణకోసం తీవ్ర కృషి అవసరమని సంయుక్త ప్రకటనలో నొక్కి చెప్పారు. శాంతియుత లక్ష్యంతో భారతదేశం నిర్వహించిన అణుశక్తి సోదరనం పరీక్ష దృష్ట్యా అమెరికా కోర్కెపై ఈ విషయాన్ని సంయుక్త ప్రకటనలో ప్రస్తావించినట్టు భావిస్తున్నారు

సంయుక్త ప్రకటన సంగ్రహపాఠాన్ని మాస్కోలో నేడు విడుదల చేశారు

హౌరా మద్రాస్ ఎక్స్‌ప్రెస్ ఆర్.ఎం.ఎస్. పెట్టెలో అగ్నిప్రమాదం

హైదరాబాద్, నవంబర్ 24 (పి. టి. ఐ)

హౌరా-మద్రాస్, జనతా ఎక్స్‌ప్రెస్ నేడి సాయంత్రం గూడూరు స్టేషన్ చేరుతున్న సమయానికి ఆర్ ఎం ఎస్. బోగీలో మంటలు లేచాయి

వెంటనే బ్రెయిన్‌ను ఆపివేసి అలాగిని విడదీసి గూడూరు స్టేషన్‌కు తీసుకుపోకుండా అనంతరం మంటలను ఆర్పివేశారని, ఈ సంగటనలో ఎవ్వరూ గాయపడలేదని ఇక్కడ రైల్వే అధికారులు ప్రకటించారు.

ధన్‌బాద్‌లో కార్మికుల ఊరేగింపుపై కాల్పులు

ఐదుగురికి గాయాలు

ధన్‌బాద్, నవంబర్ 24 (పి.టి.ఐ)

గని కార్మికుల ఊరేగింపుపై గుర్తు తెలియని వ్యక్తులు మొన్న విచక్షణా రహితంగా కాల్పులు జరిపిన ఫలితంగా ఐదుగురు గాయపడ్డారు

గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు ఆగ్నాయుధ ముఠా ఆకస్మికముగా షాధిపోతూ పారిపోయిన రైతుల్ను పోలీసులు స్వాధీన పరచుకొన్నారు యూనియన్ సభ్యులు ఈ సంఘటనకు కారణమని పోలీసులు తెలిపారు

పెషావర్‌లో బాంబు ప్రేలుడుల వల్ల 35 మందికి గాయాలు

పెషావర్, నవంబర్ 24 (ఎ. ఎన్. పి)

ఇక్కడికి 35 కిలో మీటర్లదూరంలో బారోస్దా పట్టణంలో అధికార పక్షమైన పీపుల్స్‌పార్టీ ఏర్పాటుచేసిన ఒక బహిరంగ సభలో బాంబులు ప్రేలి 35 మంది గాయపడ్డారు.

వాయువ్య సరిహద్దు రాష్ట్రహోమ్‌మంత్రి సభలో ప్రసంగించడానికి రావలసిఉండగా కొన్ని నిమిషాలముందుగా పెక్కు బాంబులు ప్రేలినవి ఈ పట్టణం ప్రతిపక్షమైన జాతీయ అవామీపార్టీ నాయకుడు వలీఖాన్ జన్మస్థలం.

మానవాళి శ్రేయస్సుకై విభిన్నమతాల సాయుజ్య సమైక్యతపై ఆవశ్యకత

రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అహమద్ అభిభాషణ

న్యూఢిల్లీ, నవంబర్ 24 (పి టి.ఐ)

మానవాళి నెదుర్కొంటున్నసమస్యలను నెదుర్కొనడానికి వివిధ మతాలకు చెందిన ప్రజలు సమైక్యం కావాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ నేడిక్కడ అభిభాషించారు.

వివిధ మతాల నాయకులు ప్రపంచ మహాసభ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ సాంకేతిక పరిజ్ఞానంవల్ల పురోగతి సాధన, విధ్వంసం అనేది రెండూ మానవాళి చేతుల్లోకి వచ్చినవనీ, ఈ శక్తిని నేర్పుగా వినియోగించే విజ్ఞతను మతం కలిగిస్తుందనీ ఆయన అన్నారు. మానవతను పరిరక్షించడానికి సకల ప్రజలకు శాంతి, సౌభాగ్యాలను చేకూర్చే నవ శకాన్ని ఆవిష్కరించవలసిన కర్తవ్యం మత నాయకులపై వున్నదనీ ఆయన అన్నారు.

నేటి భావ సంఘర్షణ భిన్నమతాల మధ్య కాదనీ మత విశ్వాసానికి లౌకికవాదానికి మధ్యననీ, ఆత్మసంయమనం అవలంబించుకొని, ఆత్మశోధనం చేసుకొని సోదరమానవులకు సేవచేయడానికై విశ్వారామకృషి జరగవలసి వున్నదని రాష్ట్రపతి అన్నారు.

అన్ని రూపాలలోను అన్ని స్థాయిలలోను హింసను ఎదుర్కొనడానికి జాతీయ అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించుకోవడానికి హింసను బలప్రయోగాన్ని ఉపయోగించడం నిరర్థకమని ప్రపంచ రాజ్యాలకు రాబోయే చెప్పడానికి అఖిల మత సమ్మేళనాన్ని ప్రారంభించాలనే ఈ మహాసభ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు

భగవాన్‌మహావీరుని నిర్వాణం 2500వ వార్షికోత్సవ సమయంలో ఈ మహాసభ జరగడం విశేషమని ఆయన అన్నారు. మహావీరుడు ప్రబోధించిన అహింస, సహనం అనే 2500 సంవత్సరాల అనంతరం నేడుకూడా శిరోధార్యాలనీ, శతాబ్దాల తరబడి భారతదేశంలో జ్ఞానులు, రుషులు, మత నాయకులు, సూఫీ భక్తులు ప్రపంచమంతా ఒకేకుటుంబమనే భావనకు ప్రాధాన్యమిచ్చారని ఆయన అన్నారు భిన్నమతాలకు చెందినవారు స్నేహ సామరస్యాలతో జీవించారనీ, అన్ని మతధర్మాలకు చెందినవారికి శాంతి రాజ్యాంగం సమాన హక్కులు కల్పించినదనీ ఆయన వివరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు మౌలికంగా అన్నిమతాలు ఒకటేనని మన పూర్వీకులు గుర్తించారు సత్యం అనేది అఖండం జ్ఞానులు భిన్నమార్గాలలో ఆ సత్యాన్ని చేరుకొంటారు వివిధ మత ధర్మాలు అనేక నదులు తుదకు సముద్రంలో కలవడంవంటిదే

జైనముని సుశీల్‌కుమార్‌కూడా ప్రసంగించారు అధ్యాత్మికతత్వం రాజకీయం సమ్మిశ్రితంగా సాగాలనీ, రాజకీయాలకు మతం మార్గం చూపాలనీ,ఆధ్యాత్మికతలేని రాజకీయాలు భర్తృహీనవంటివనీ, మతం, శాస్త్రవిజ్ఞానం, రాజకీయాలు ప్రజాశ్రేయస్సు, పురోగతి, శాంతికోసం కలసి పనిచేయవలసిన సమయం వచ్చినదని ఆయన అన్నారు,

ప్రజలలో ఐక్యత అహింస ప్రచారం

మత నాయకులకు ఇందిరా సలహా

న్యూఢిల్లీ, నవంబర్ 24 (పి టి.ఐ)

అహింస, ప్రేమ, ప్రజలలో ఐకమత్యాన్ని పెంపొందించే విధంగా వివిధ మతాల నాయకులు ప్రతినిధులు కృషి చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కోరారు,

ప్రపంచ మతాల ఐదవ మహాసభలో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరాగాంధీ వివిధ మతాల నాయకుల బోధనల ప్రభావం ప్రజలపై అధికంగా ఉండుందని పూర్వం కన్నా ఇప్పుడు వారిసలహా సహకారాలు అవసరమని అన్నారు

సైన్సుసాంకేతిక విజ్ఞానం బాగా అభివృద్ధిచెంది ఎన్నో కొత్త విషయాలను కనుగొన్నా ప్రజలలో అసంతృప్తి తగ్గలేదని భౌతికమైన ఈ అభివృద్ధి మానవుని అంతరంగిక [illegible] పెరిగగలుగడం లేదని మానవుని [illegible] సంబంధమైన విజ్ఞానం ఎక్కువ [illegible] అవ్వగలదని ప్రధాని సూచించారు

దైనందిన జీవితంలో, ప్రజలు అన్నింటిని మరచిపోతారని దేవాలయాలలో మసీదులలో వారికి లభించిన బోధనలు జ్ఞప్తికి రావని మతంపేర కొట్లాటలకు దిగుతారని మతం కులం తగలపేర జగడాలు ఉత్పన్నం కాకుండా చూచుకొనాలని ప్రధాని కోరారు

మత నాయకులు కలసి పనిచేసి సాంఘిక జాతీయజీవనాన్ని శాశనం చేయాలని ఆ విధంగావారు దేశానికి మిన్నగ సేవచేసినవారవుతారని మానసిక శాంతి అహింస వివయమై మీ గా ప్రపంచపథం భారతదేశం మార్గదర్శకత్వాన్ని కోరుతున్నదని ప్రజలు తమను తాము ముందుగా సరిచేసుకొని జాతీయ పునర్నిర్మాణానికి పూనుకోవాలని ప్రధాని కోరారు.

ధనబాద్‌లో కార్మికుల ఊరేగింపుపై కాల్పులు

ఐదుగురికి గాయాలు

ధనబాద్, నవంబర్ 24 (పి.టి.ఐ)

గని కార్మికుల ఊరేగింపుపై గుర్తు తెలియని వ్యక్తులు మొన్న విచక్షణా రహితంగా కాల్పులు జరిపిన ఫలితంగా ఐదుగురు గాయపడ్డారు

గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు ఆగ్నాయుధ ముఠా ఆకస్మికముగా షాధిపోతూ పారిపోయిన రైతుల్ను పోలీసులు స్వాధీన పరచుకొన్నారు యూనియన్ సభ్యులు ఈ సంఘటనకు కారణమని పోలీసులు తెలిపారు

దేశీయ వైద్యానికి మనదేశంలోను విదేశాలలో కూడా విశేషాదరణ

న్యూఢిల్లీ, నవంబరు 24 (పిటిఐ)

రైనా వైద్య విధానమైన "ఆయుర్వేదం"ను సేవ్యంలోకి తోసివేస్తూ భారతీయ వైద్య పద్ధతులైన ఆయుర్వేద, యునాని, సిద్ధ వైద్య పద్ధతులు జాతీయ, అంతర్జాతీయ పాముఖ్యతను సంతరించుకుంటున్నవని పి టి.ఐ వార్తా సంస్థ శాస్త్ర వ్యవహారాల విలేకరి వ్రాస్తున్నారు

దేశీయ ఎద్దంపట్ల మన దేశంలోని అన్నివర్గాల ప్రజలుకూడా అత్యంత ఆసక్తిని కనబరుస్తున్నట్టు యీ విలేకరి కొంత మంది అధికారులతోనూ, వైద్యులతోనూ జరిపిన ఇంటర్వ్యూలో తేలినది.

ఇంగ్లీషు మందులతో నయం కానటువంటి పెక్కురోగాలకు గత కొంతి మాసాలలో కొత్తగా ఆయుర్వేద, యునాని బొవ రాలు అయారు చేసినట్టు దేశీయ వైద్యం, హోమియోపతి పరిశోధనా వ్యవహారాల కేంద్ర మండలి డైరెక్టరు డాక్టర్ ఎన్ పి కురూప్ చెప్పారు

7 మూలికలు, మూడు ఖనిజాల మిశ్రమంతో "బొల్లి"వ్యాధిని నయంచేయవచ్చునని ఆయన అన్నారు రక్తనాళాలు గడకట్టేటట్టుచేసి హృద్రోగాలకు దారితీసే "బ్లడ్ కొలెస్టెరల్" అనేవ్యాధిని "గుగ్గులు" అనే మూలికతో పక్షం రోజులలో నయం చేయవచ్చునని, రాజస్థాన్‌లో ఇలాంటివి 16 వేల మొక్కలు నాటారని డాక్టరు కురూప్ వివరించారు

మనో వైకల్యం పొందిన వారికి "మందూక పర్ణి"అనే మూలికతో చికిత్స చేయవచ్చు. దేశ మంతటా కూడా యీ విషయంలో ప్రయోగాలు జరుగుతున్నాయి బెంగుళూరులోని పిచ్చి ఆస్పత్రిలో గల 130 మందిలో 97 మంది రోగులకు యీ మూలికతో విజయవంతంగా చికిత్స చేసినటు ఆయన పేర్కొన్నారు

క్షయవ్యాధి వ్యాపికి తోడ్పడుతున్న కిముల సంహారానికై ఆయారు చేసిన "సిద్ధ" ఔషధాన్ని మద్రాసులో పరీక్షించారు క్షయ రోగం రాకుండా [illegible]

(మిగతా 2వ పేజీలో)

వ్యవసాయ అవసరాలకు విద్యుచ్ఛక్తి రేటు తగ్గింపు జరగదని స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24

దేశమంతటిలోకీ ఆంధ్ర ప్రదేశ్‌లోఅత్

మూసీ ప్రాజెక్టు ప్రాంతంలో మెట్ట పంటల సాగు

అవసరమైన సహాయానికై జిల్లాకలెక్టర్ హామీ

నల్లగొండ, నవంబర్ 24

మెట్ట పంటలు సాగుచేయడానికై ఈనెల 18వ తేదీన మూసీ ప్రాజెక్టు నీరును విడుదల చేశారు.

మూసీ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతంలో ఈసారి 38 వేల ఎకరాలవిస్తీర్ణంలో మెట్ట పైర్లు వేస్తారు.

ఏప్రిల్ 4 వరకు ఇందుకోసం ప్రాజెక్టు నీరును విడుదల చేస్తారు.

ఇక్కడ ఇటీవల జరిగిన మూసీప్రాజెక్టు ఇరిగేషన్ బోర్డు సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ పి.పి. విలియమ్ ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధిని గురించి ఉపన్యసించారు

ప్రాజెక్టు ప్రాంతంలో ఆముదం, వేరుశనగ వంటి వాణిజ్య పంటలను వేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పుతూఆయన అధికోత్పత్తిని సాధించడానికి రైతులు నిర్విరామ కృషి జరుపాలన్నారు.

ప్రాజెక్టు ప్రాంతం రైతులకు పంపిణీ చేయడానికి 800 టన్నుల ఎరువులను తరలించినట్టు చెప్పారు,

ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు ఎక్కువ రుణ సౌకర్యాలను కల్పించడానికి ఆయన బాగ్దానం చేశారు.

పంటలు చేతికందగానే రైతులు తాము తీసుకొన్న రుణాలను చెల్లించాలని ఆయన అన్నారు.

నగరంలో ధన్వంతరి జయంత్యుత్సవం

హైదరాబాద్, నవంబర్ 24

కాచీగూడలోని ధన్వంతరి విలాస్‌లో ఇటీవల ధన్వంతరి జయంత్యుత్సవం జరిగింది

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె రాజమల్లు ఈ ఉత్సవానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

ఉత్సవానికి హాజరైన వారిందరికి రాష్ట్ర వైద్య రామేశ్వరిరావు ఫలపుష్పాలనుపంచి పెట్టారు.

శ్రీ కె. రంగారావు వందన సమర్పణ చేశారు.

నగరంలో ధన్వంతరి జయంత్యుత్సవాలకు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి చిత్రం

ఇనుగుర్తిలో గ్రంథాలయ వారోత్సవం

వరంగల్, నవంబర్ 24

మహబూబాబాద్ తాలూకాలోని ఇనుగుర్తి గ్రామంలో ఇటీవల జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయి.

ఈ ఉత్సవాల ముగింపు సమావేశానికి శ్రీ కొడకండ్ల వీరారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ ఎ. రంగయ్య, శ్రీ బద్దిరాజు కిషన్ రావు ముఖ్య అతిథులుగా వచ్చారు

స్థానిక గ్రంథాలయాధికారి శ్రీ విజిగిరి వందన సమర్పణ చేశారు.

బీహారులో పాలఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబర్ 24

బీహారులో గ్రామప్రాంతాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పథకం క్రింద పాలు, పాలఉత్పత్తులరంగంలో మంచిఅభివృద్ధి జరుగుతున్నది

ఈపథకంక్రింద రైతులకు,పాడికేంద్రాల యజమానులకు మేలుజాతి పశువుల అభివృద్ధి నిమిత్తం మరిన్ని సౌకర్యాలుకల్పించడం జరుగుతుంది.

డెన్మార్కు సహకారంతో పాట్నాలో ఈ సంవత్సరం గడ్డ కట్టించిన పశువుల వీర్యం నిలువచేసే ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఉద్దేశిస్తున్నారు. ఇందుకు రూ. 14 లక్షల 46 వేల ఖర్చవుతుంది. డెన్మార్కు ఈ కేంద్రానికి కావలసినఇతర సౌకర్యాలు కల్పించడంతోపాటు 20 ఎద్దులను, 16 వేల మోతాదుల గడ్డకట్టించిన పశువీర్యాన్ని కూడా సమకూరుస్తుంది. పాట్నా, బరౌనీ, దర్భాంగా పట్టణాంచుట్టు ప్రక్కల ఉన్నప్రాంతాలలో మేలుజాతి పశువుల అభివృద్ధి కార్యక్రమానికి యీ కేంద్రం ఎంతగానో సహాయపడగలందని ఆశిస్తున్నారు.

బీహారులో ఇటీవల సంవత్సరాలలోపాల ఉత్పత్తి కోటి 30 లక్షల నెయ్యిమెట్రిక్ టన్నులనుంచి కోటి 72 లక్షల 70 వేల మెట్రిక్ టన్నులకు పెరగడం గమనించదగ్గ విషయం. ఇదేవిధంగా రాష్ట్రంలోని పశువుల ఆస్పత్రులసంఖ్య 600 నుంచి 752కి పెరిగింది. అయిదవ ప్రణాళికా కాలంలో పశువుల ఆస్పత్రులు మరికొన్ని నెలకొల్పుతారు.

బీహార్ ఉద్యమానికి తెలంగాణా ప్రజా పార్టీ మద్దతు

సికిందరాబాద్, నవంబర్ 24

బీహార్‌లో జయప్రకాశ్‌నారాయణ్‌నాయకత్వంలో సాగుతున్న ఉద్యమానికి తెలంగాణా ప్రజాపార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది.

ఈ పార్టీ కార్యవర్గం పార్టీద అ్యక్షుడు శ్రీ సురేశ్‌బాబు ఆధ్యక్షతన ఇటీవల సమావేశమై ఈ నిర్ణయం గైకొన్నది.

తెలంగాణాలో కూడా బీహార్‌లో మాదిరిగా వుద్యమం లేవదీయడానికి ప్రజలు సన్నద్ధులై ఉండాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

కాంగ్రెస్ నాయకుల సమావేశం

(1వ పేజీ తరువాయి)

ప్రజలకు వెంటనే సహాయం అందచేయాలని సాగుబడి చేస్తున్న పేదకూలీలకు భూమిపై హక్కు కల్పించాలని. హరిజనులకు గిరిజనులకు రుణసౌకర్య పథకాలు రూపొందించాలని పట్టణాలలో నివసిస్తున్న నిమ్నజాతి ప్రజలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని పేద విద్యార్థులకు ఇస్తున్న ఉపకార వేతనాలను పెంచాలని, బీడి వ్యాపారం, అక్రమ నిల్వలు అరికట్టడానికి విస్తృత యదార్థుల ఆందోళనా కార్యక్రమాన్ని నిర్వహించాలని గ్రామీణ కార్మికులను సంగటిత పర్చాలని కాంగ్రెసు నాయకులు నిశ్చయించారు.

ప్రధాని శ్రీమతి గాంధీ, తదితర కేంద్ర మంత్రివర్గ సభ్యులు ఈ మూడు రోజుల సమావేశంలోపాల్గొన్నారు. కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ మీర్ ఖాసిమ్, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్సు, ఆంధ్ర పదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మినహా అన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులు శిబిరంలో పాల్గొన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధీ మొదటి రోజున సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్‌వుద్యమానికి వ్యతిరేకంగా పోరాటం సల్పుతున్న కాంగ్రెసు, వ్యక్తిగతంగా ఎవరిపై కక్షకట్టలేదని, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకే ముప్పువాటిల్లచేసే వుద్యమాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నదని అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని, సెక్యులరిజాన్ని, సోషలిజాన్ని రక్షించడానికి ఎల్లరూ అవిశ్రాంతంగా కృషిచేయాలని ఆమెఅన్నారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ రే మాట్లాడుతూ, విందుకు తమ ధర్మపత్ని శ్రీమతి మాయా రే అమాయకంగా వెళ్ళిందని, అది జయప్రకాశ్‌ను సన్మానం కోసం ఏర్పాటుచేసినట్టు ఆమెకు తెలియదని అన్నారు.

కేంద్రమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ వెళ్ళినవారంతా అలానే చెప్పారని అనగా శ్రీ చంద్రశేఖర్ తాము ఆహ్వానించిన వారందరకూ ఇది జయప్రకాశ్ గౌరవార్థం ఇస్తున్న ఆతిథ్యమని సుస్పష్టంగా చెప్పామని అన్నాడు.

జయప్రకాశ్ ఉద్యమం ఎడ సభ అభిప్రాయాలకు తాను విముఖడనని తన అభిప్రాయాలు అందరకూ విదితమేనని ఆయన అన్నారు.

నగరంలో వచ్చేనెల రాష్ట్రస్థాయి విద్యా సదస్సు

హైదరాబాద్, నవంబర్ 24

"గ్రామీణ పట్టణ ప్రాంతాలలో విద్యా వ్యాప్తికి ప్రైవేట్ విద్యాసంస్థలు వహించవలసిన పాత్ర" అన్న అంశంపై వచ్చే నెల చివరివారంలో ఇక్కడ రాష్ట్రస్థాయి సదస్సు జరుగుతుంది

సుల్కాజిగిరిలోని దుర్గాభవాని అప్పర్ ప్రైమరీ స్కూలు ఈ సదస్సును నిర్వహిస్తుంది.

ఈ సదస్సును నిర్వహించడానికి శ్రీ ఎల్.జె. హరిశంకర్‌రావు కన్వీనర్‌గా ఒక కమిటీ ఏర్పడింది.

రాష్ట్రంలో ఈ యేడాది 10 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, నవంబర్ 24

రాష్ట్రప్రభుత్వం ఈఏడాది పదిలక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించదలచినట్టు పౌరసరఫరాల కమిషనర్, రిజెన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఇ. వి. రామిరెడ్డి ఇటీవల ఇక్కడ చెప్పారు.

శ్రీకాకుళం,విశాఖపట్టణంజిల్లాలలో పంటల పరిస్థితినిగురించి, పౌరసరఫరాల గురించి, ఆయన ఈ జిల్లాల అధికారులతో చర్చలు జరిపారు.

విశాఖపట్టణం, భీమునిపట్టణం తాలూకాలలోని కొన్ని ప్రాంతాలను ఆయన సందర్శించారు.

ఈ ఏడాది 10 లక్షల టన్నుల ధాన్యం సేకరించడంలోమనీ, కనీసం 8 లక్షల టన్నులైనా లక్ష్యం కావర్చుని శ్రీ రామిరెడ్డి అన్నారు.

సేకరించినమొత్తంలో 5 లక్షలటన్నులు కేంద్రానికి ఇస్తారనీ, మిగతా మొత్తాన్ని రాష్ట్ర అవసరాలకు నిల్వచేసి ఉంచుతారని ఆయన చెప్పారు.

ప్రతిజిల్లా తనవంతువాటా ధాన్యాన్ని సేకరించి, ఇవ్వవలసి వుంటుందనీ, ఈ విషయంలో ఏ జిల్లాను వదలిపెట్టేప్రసక్తి లేదని ఆయన అన్నారు.

పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను రెండున్నర ఎకరాలకు తక్కువభూమి వున్న రైతులను లేవీ వెల్లింపునుండి మినహాయిస్తారనికూడా ఆయన తెలియచేశారు.

భారతదేశ పర్యటనకు పోర్చుగల్ విదేశాంగ మంత్రి అంగీకారం

లిస్బన్, నవంబర్ 24 (రాయిటర్)

భారత దేశాన్ని సందర్శించ వలసిందన్న ఆహ్వానాన్ని పోర్చుగల్ విదేశాంగ మంత్రి మేరియో సోరెస్ అంగీకరించినట్టు విదేశాంగ శాఖ వర్గాల వారు తెలిపారు.

1961లో సైనిక చర్య ద్వారా భారత దేశం గోవా,డయ్యూ, డామన్‌లను విముక్తి చేసినప్పటి నుండి ఉభయ దేశాల మధ్య సంబంధాలు విచ్ఛిన్నమైనాయి. ఆ సంబంధాలను పునరుద్ధరించ దలచినట్టు సోరెస్ గత నెలలో ప్రకటించారు.

విన్సన్‌కు నిన్న వెళ్ళిన భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ భారత ప్రభుత్వం తరపున ఆయనను ఆహ్వానించారు. శ్రీ కేవల్‌సింగ్ పోర్చుగల్ ప్రధాని వాస్కొగామా సాలెస్‌ను కూడా కలుసు కొన్నారు.

"పీడిత ప్రజానీకం పక్షాన నిలవడం కమల కనీస ధర్మం"

'విజ్ఞానవర్ధిని' సభలో వక్తల అభిభాషణ

హైదరాబాద్, నవంబర్ 24

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో విజ్ఞానవర్ధిని పరిషత్తుప్రధాన ఆవందదీపావళి సందర్భంగాఏర్పాటైనయువకవిసమ్మేళనంలో సర్వశ్రీసుధామ మురళీధర్‌గౌడ్, నాగిసేని జ్ఞానేశ్వర్, రగుశ్రీ, ఎన్. కిషన్ రావు అలువేలుమంగ, పి. శారద, రత్నమాల ప్రభృతులు పాల్గొన్నారు. సమావేశకర్త శ్రీ ఇందుర్తి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ తెలుగులో సృజనాత్మక, పరిశోధనాత్మకరచనలను ప్రోత్సహించే ఉద్దేశంతో కీ॥శే॥ సురవరం ప్రతాపరెడ్డి, బూర్గులరామకృష్ణారావు, మాడపాటి హనుమంతరావు ప్రభృతులు ఈ తరివత్తును 1941లోనే స్థాపించి మంచి రచనలను అందించినారనీ, ఇప్పుడు కూడా అదేపట్టుదలతో ఈ సంస్థ ప్రయోజనకరమైన కార్యకలాపాలు చేస్తున్నదని అన్నారు

ముఖ్యఅతిథి శ్రీ బోయి భీమన్న మాట్లాడుతూ, నేటి రచనలలో సృజనాత్మకత, రచయితల సొంతశైలి పూర్తిగా కొరవడి పోతున్నదనీ, ఆధునికమైన వస్తువును విశిష్టంగా రచించలేకపోతున్నారనీ, కొందరు కవుల రచనలను వాళ్ళపేర్లు చెప్పకుండా ఒక్కచోట చెర్చిప్రచురిస్తే అవన్నీ ఒక్కరే వ్రాసినట్లుంటాయనీ, రచనలో వైవిధ్యం రావాలని చెప్పారు

ఈ కవి సమ్మేళనానికి శ్రీ ముకురాల రామారెడ్డి అధ్యక్షత వహించారు

నేటి యువతరం కవులపై ఏయే ప్రభావాలు పడుతున్నాయో తెలుసుకోవడానికే పరిషత్తు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిందనీ, యువకవుల రచనలువింటే పెద్ద తరంకవుల ప్రభావం ఎట్లావుందో తెలిసిపోతున్నదని ఆయన అన్నారు

కవిత్వంలో వస్తు నిర్వహణ, శబ్దార్థాల ప్రయోగ నైపుణ్యం వంటి వాటిని విపులంగా వ్యాఖ్యానిస్తూ ఆయన తరతరాలుగా ప్రజల నాలుకలమీద ఉండేదే గొప్పకవిత అని చెప్పిన సంకుసాల నృసింహకవి తెలుగువారనీ. అట్లాంటి కవితను విశ్వజనీనంగా రచించి చూపిన వేమన, తెలుగు కవిత్వానికి విశిష్టమైన స్థానం కల్పించాడని వివరించారు.

బాధపడ్డవాళ్ళ పక్షం వహించడంకవుల కనీసధర్మం. సీతకథ, ద్రౌపదికథ ఆధారంగా పూర్వం వచ్చిన కావ్యాలూ, పేదల జీవితకథలతో వచ్చే నేటి కవిత్వాలూ బాధపడ్డవాళ్ళ పక్షంగా నిలిచిన కవులు రచించినవే అని శ్రీ రెడ్డి అన్నారు.

గ్రామీణ ప్రజలకు సేవ: వైద్యులకు కేంద్రమంత్రి సలహా

వార్ధా (మహారాష్ట్ర) నవంబర్ 24 (పి టి ఐ)

కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ కరణ్ సింగ్ ఇక్కడికి సమీపంలోకల సేవాగ్రామ్‌లో మహాత్మాగాంధీ వైద్య విజ్ఞాన సంస్థలో బోధనా విభాగానికి ప్రారంభోత్సవం చేశారు

గ్రామీణ ప్రజల ఆరోగ్య రక్షణ ప్రధానావసరమని దారిద్ర్య నిర్మూలనకు తొలి మెట్టుగా వారి ఆరోగ్యాన్ని గురించి శ్రద్ధ తీసుకొనాలని డాక్టర్లు గామస్తులకు సేవచేయాలని కరణ్‌సింగ్ కోరారు

సౌనార్‌లోని సేవాగ్రామ్ వైద్యకళాశాలలోని రోగనిర్ణాయక కేంద్రం చేస్తున్న సేవను కేంద్ర మంత్రి పశంసించారు మహారాష్ట్రి ఆరోగ్య మంత్రి కల్యాణ్ రావు పాటిల్ హాస్టల్స్‌కు ప్రారంభోత్సవం చేశారు

మాజీ కేంద్రమంత్రి డాక్టర్ సుశీలా రయ్యర్ ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు

ఆర్థికాభివృద్ధిపై జపాన్, భారత ప్రతినిధుల చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 24

ఆర్థికాభివృద్ధికి సంబంధించిన పరిశీలనలు నిర్వహించడానికి ఏర్పాటైన భారత, జపాన్ దేశాల సంగాల ద్విదిన సమావేశం ముగిసింది భారత ప్రతినిధి వర్గానికి భారతదేశ సంఘం అధ్యక్షులు శ్రీ బి. ఆర్ భగత్, జపాన్ ప్రతినిధివర్గానికి జపాన్‌లోని విదేశీ ఆర్థిక సహకార నిధి అధ్యక్షులు డాక్టర్ సబూరో ఒకిటా నాయకత్వం వహించారు

గత రెండేళ్లలో అంతర్జాతీయ పరిస్థితిలో వచ్చిన మార్పులవల్ల ఉభయదేశాల ఆర్థికవ్యవస్థలూతీవ్రంగా దెబ్బతిన్నదృష్ట్యా ఉభయ దేశాలూ ప్రధానంగా పశ్చిమ, ఆగ్నేయ ఆసియా దేశాలతో సహకారానికి గల అవకాశాలను పరస్పర ప్రయోజనం ప్రాతిపదికగా పరిశీలించాలనీ, ముఖ్యంగా వ్యవసాయ రంగంలోనూ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా సమకూర్చే పరిశ్రమల వనరుల వినియోగానికి ప్రాధాన్యం ఉండే పరిశ్రమల రంగంలోనూ సహకారం ఇచ్చిపుచ్చుకోవచ్చుననీ ఈ సంగాలు అభిప్రాయ పడ్డాయి

భారత. జపాన్ దేశాల సంగాలు మారుతున్న ప్రపంచ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఉభయ దేశాలపర్య వున్న రాజకీయ ఆర్థిక సంబంధాల గురించి పరిశీలన జరిపాయి ఉభయదేశాలమధ్య వైజ్ఞానిక, సాంస్కృతిక విద్యారంగాలలో సహకారాన్ని విస్తరించడానికి ఈ సంగాలు పరిశీలించాయి

భారత- జపాన్ దేశాల సంగాలు మళ్ళీ 1975లో జపాన్‌లో సమావేశ మవుతాయి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో నాల్గువేల ఉద్యోగాలభర్తీకై విజ్ఞప్తి

విజయవాడ, నవంబర్ 24 (పి. టి. ఐ)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూపర్ వైజింగ్ స్టాఫ్ సిబ్బంది సమాఖ్య అధ్యక్షులు పి. కోటయ్య ఒక పత్రిక ప్రకటనలో ఈ బ్యాంకు వివిధ శాఖలలో దాదాపు నాలుగువేల మంది అధికారుల కొరతఉన్నదని ఈ ఉద్యోగాలను దిగువ సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా భర్తీ చేయాలని బ్యాంకు యాజమాన్యాన్ని కోరారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దానిఅనుబంధ బ్యాంకులు ఐదువేలశాఖల ద్వారా దేశంలోని ఆరు లక్షల మంది రైతులకు పరపతి సౌకర్యాలను కల్పించడం ద్వారా తోడ్పడుతున్నాయని, ప్రస్తుతం ఒక్కొక్క శాఖ 120 మంది రైతులకు సేవచేయగలుగుతున్నదని,1974 ఆఖరువరకు పది లక్షల మంది రైతులకు స్టేట్ బ్యాంక్ సమదాయం సేవచేయాలని యాజమాన్యం సంకల్పించినదని అందువల్ల ప్రమోషన్లు ఇవ్వడంద్వారా పై ఆఫీసర్ ఉద్యోగాలను భర్తీచేయాలని శ్రీ కోటయ్య కోరారు.

హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులకు యోగ్యతా పత్రాల ప్రదానం

హైదరాబాద్, నవంబర్ 24

ఈ నెల 20 వ తేదీ సాయంత్రం హైదరాబాదు హిందీ ప్రేమీమండలి పక్షాన ప్రభుత్వ జూనియర్ కాలేజీ (అలియా) ఆవరణలో డాక్టరు రాజకిశోర్ పాండేయ, ఉస్మానియా విశ్వవిద్యాలయం. హిందీ విభాగం అధిపతి అధ్యక్షతన హిందీ విజయపత్ర ప్రదానోత్సవం జరిగినది.

విద్యుత్శక్తి శాఖామాత్యులు శ్రీ జి. రాజారాం, దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారి ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాషా పరీక్షలో హైదరాబాదు కేంద్రమునుండి ఉత్తీర్ణులైన వారికి బహుమతులు విజయ పత్రములుఇచ్చారు హిందీభాషను ప్రతివారు తప్పక నేర్చుకొనవలసినదనియు, ముఖ్యముగ ప్రభుత్వోద్యోగులు తప్పక నేర్చుకొనవలసినదని ఆయన సలహానిచ్చారు. హిందీరాని పక్షంలో ప్రభుత్వోద్యోగులు, ఐ. ఎ. ఎస్. అధికార్లు ఉత్తర భారతదేశము, పక్క ప్రజల మధ్య పనిచేయుటలో విజయవంతము కాజాలరు. ప్రజాతంత్ర రాజ్యములో ప్రజల భాష తప్పక ప్రతివారూ నేర్చుకొనవలయునని ఆయన ఉద్ఘాటించిరి.

మండలి కార్యదర్శి శ్రీ చవకుల నరసింహమూర్తిసభికులకు స్వాగతంచెప్పారు. హిందీ ప్రేమీ మండలి పక్షమున నిర్వహించుచున్న పుచిత హిందీ తరగతులు గురించి వివరించారు. మండలి అధ్యక్షులు శ్రీ కె. వి అయ్యప్పశాస్త్రి వందన సమర్పణ గావించిరి.

ఆహారధాన్యాల దిగుమతులు: రేవులలో నౌకల సంరంభం

న్యూఢిల్లీ, నవంబరు 24 (పి.టి.ఐ)

ఆహారధాన్యాల దిగుమతులను తిరిగి ప్రారంభించడంతో మనరేవులలోకి ఆహార ధాన్యాలను తీసుకొని నౌకలు వస్తున్నాయి ఆహార ధాన్యాలను నౌకల నుండి దింపి దేశంలోని వివిధ ప్రాంతాలకు రవాణా చేసేపనులు ముమ్మరంగా సాగుతున్నాయి

మనం దిగుమతి చేసుకుంటున్న 50 లక్షల టన్నుల గోధుమలు జొన్నలలో 25 లక్షల టన్నులను వివిధ రేవులనుండి గమ్యస్థానాలకు చేర్చారు. మిగతా ధాన్యం వివిధ నౌకలలో మన దేశానికి చేరవలసి ఉన్నది.

భారత ఆహార కార్పొరేషన్ తూర్పుతీరం రవాణాను నిలువ చేయడం వంటి బాధ్యతలను నిర్వహిస్తున్నది. మన దేశంలోకల పెద్ద చిన్న రేవులన్నీ నెలకు ఆరు లక్షల టన్నుల ధాన్యాన్ని నౌకల నుండి దింపుకొనగలవు. ఈ శక్తిని ఏడు లక్షల టన్నులకు పెంచాలని సంకల్పించారు. చిన్న రేవులలో నెలకు రెండు లక్షల టన్నుల ఆహార ధాన్యాన్ని దింపుకొనే సౌకర్యాలున్నాయి కంకర్తావంటి పెద్ద రేవులో కూడా నౌకలనుండి తరవకు ఏడు నుండి పది చిన్ననౌకలలోకి సరుకులను చేర్చిరం సాధ్యమవుతుంది.

చమురు కొరత దృష్ట్యా వివిధ దేశాల వద్ద ఆయిల్ టాంకర్లు మిగులుగా ఉన్నాయి. తక్కువ రేటుకు ఆయిల్ టాంకర్లలో ఆహార ధాన్యాన్ని తీసుకొని వెళ్లడానికి సదుపాయాలు కల్పిస్తున్నారు మద్రాసు, కాండ్లా బొంబాయి వంటి పెద్ద రేవులలోనే సముద్రంనుండే పెద్దటాంకర్లనుండి చిన్న నౌకలలోకి ఆహార ధాన్యాన్ని చేర్చడానికి సౌకర్యాలున్నాయి. ఆ చిన్ననౌకలు చిన్న రేవులలోకి ఆహార ధాన్యాన్ని తీసుకొని వెళి అక్కడ దింపుతాయి.

ఆహార కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. నరసింహారావు ఇట్టి ఏర్పాటు వల్ల కలుగుతున్న ప్రయోజనాన్ని వివరించారు.

రేవులనుండి ఆహార ధాన్యాలను ఎడుపులను ఏవిధంగా రవాణా చేస్తున్నదీ. పత్రికా ప్రతినిధుల బృందం వివిధ రేవులకువెళ్ళి పరిశీలించింది. డిసెంబరు ఆఖరు వరకు వివిధ రేవులలో నిలచిఉన్న నౌకల నుండి ధాన్యాన్ని దింపుకొనడం పూర్తి కాగలదని ఆహార కార్పొరేషన్ ప్రతినిధి తెలిపారు. నౌకలనుండి ధాన్యాన్ని దింపడానికై 49 మిషన్లను రెండు కోట్ల 60 లక్షల విదేశీ మారక ద్రవ్యంతో కొంటున్నామని ఆయన తెలిపారు.

సైకిల్‌ను లారీ ఢీకొనగా బాలుని మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24

నిన్న మధ్యాహ్నం నయాపూల్‌వద్ద సైకిల్‌మీద పోతున్న పదేళ్ల బాలుని లారీ ఢీకొన్నది. గాయపడిన ఆ బాలుడు ఉస్మానియా ఆసుపత్రిలో మరణించాడు. పోలీసులు లారీడ్రైవర్‌ను అరెస్టుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

29 నుండి జమ్మూలో జనసంఘ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ,నవంబరు 24 (పిటిఐ)

జనసంఘం వర్కింగ్ కమిటీ మూడు రోజుల సమావేశం జమ్మూలో యీ నెల 29న ప్రారంభమవుతుంది

యీ సమావేశం అవినీతి లోపభూయిష్ఠమైన పరిపాలన, ప్రభుత్వంలో పెరుగుతున్న నిరంకుశ ధోరణులు ఎన్నికల సంస్కరణల కోసం జరుగుతున్న దేశవ్యాప్త ఆందోళనలో జనసంగం పాత్రను చర్చిస్తుంది

జయప్రకాశ్‌నారాయణ్‌తో ప్రతిపక్షాలు జరుపుతున్న చర్చల దృష్ట్యా యీ ఆందోళనను కేవలం బీహార్‌వరకే పరిమితం చేయరాదని జనసంగం భావిస్తున్నది ఇతర ప్రాంతాలకు కూడా యీ ఉద్యమాన్ని వ్యాపింప చేయడంలో జనసంగం పాత్ర ఏవిధంగా వుండాలనేది యీ సమావేశం నిర్ణయిస్తుంది

దేశ రాజకీయ ఆర్థిక పరిస్థితులను యీ సమావేశం సమీక్షిస్తుంది అధిక ధరలు కనీసవసర సామగ్రి కొరత హింసామార్గ సముద్రంలో పుడికత్తిలా పెరుగుదలను గురించి కూడాయీసమావేశం చర్చిస్తుంది

క్రీడాభూమి

బ్యాటింగ్‌లో అబిద్‌అలీ, కణిట్కర్‌ల ప్రతిభ

బెంగుళూరు, నవంబర్ 24 (పి టి. ఐ)

భారత-వెస్ట్‌ఇండీస్‌జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్ట్ పోటీలో నేడు మూడవరోజు మొదటి ఇన్నింగ్స్‌లో వెస్ట్‌ఇండీస్‌జట్టు 29 పరుగుల ఆధిక్యత సాధించింది

నిన్న ఆట ముగిసేసరికి భారతజట్టు రెండు వికెట్ల నష్టానికి 48 పరుగులుచేసి, నేడు ఆట కొనసాగించి టీ విరామ సమయానికి 260 పరుగులుచేసి అందరూ అవుట్ అయ్యారు.

వెస్ట్‌ఇండీస్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో నేడు ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టానికి 40పరుగులు చేశారు గిన్నిస్, కాలిచరణ్ ఇంకా బ్యాటింగ్ చేస్తున్నారు

భారత జట్టులో హేమంత్‌కణిట్కర్, అబిద్‌అలీ వరుసగా 65,49పరుగులుచేసి, తమ ప్రతిభను ప్రదర్శించారు.

స్కోరు వివరాలు -

వెస్ట్‌ఇండీస్ మొదటి ఇనింగ్స్, 289

భారతజట్టు మొదటి ఇనింగ్స్, 260 (కణిట్కర్ 65, విశ్వనాథ్ 29, పటౌడీ 22, అబిద్‌అలీ, 49, ప్రసన్న 28, రాబర్ట్స్ 3వికెట్లకు 65, హోల్డర్ 3 వికెట్లకు 37.)

వెస్ట్‌ఇండీస్ రెండవ ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 40పరుగులు.

సుప్రసిద్ధ జర్నలిస్టు ఫిరోజ్‌చంద్ మృతి

న్యూఢిల్లీ,నవంబర్ 24 (పి టి ఐ)

సుప్రసిద్ధ జర్నలిస్టు స్వాతంత్రోద్యమయోధుడు అయిన శ్రీ ఫిరోజ్‌చంద్ నిన్న ఇక్కడ కాలధర్మం చెందారు ఆయన వయస్సు 75 సంవత్సరాలు.

శ్రీ ఫిరోజ్‌చంద్ స్వర్గీయ లాలాలజపత్‌రాయ్‌కి సన్నిహితులుపూర్వం "పైస్సా పత్రిక" మంది రోగులు వస్తుంటారు. ప్రతిరోజు ఒక్కొక్క ఆయుర్వేద ఆస్పత్రికి అధమపక్షం మూడువందల రోగులు వస్తారని ఆయన అన్నారు.

విద్యావంతులు ఆయుర్వేదంపట్ల ఎంతో ఆసక్తిని కనబరుస్తున్నారు.

12 వేల జనాభా ఒకటివంతున ఆయుర్వేద ఆస్పత్రుల నిర్మాణానికై ఒక కోటి 60 లక్షల రూపాయలు ఖర్చుచేయడానికై రాజస్థాన్ ప్రభుత్వం సంకల్పించినది.

ఇకపోతే విదేశ శాస్త్రజ్ఞులను కూడా దేశీయ వైద్యం బాగా ఆకర్షిస్తున్నది. పుబ్బసం వ్యాధిపై ఇటీవల ఇక్కడ జరిగిన ప్రపంచ మహాసభకు హాజరైన విదేశీ శాస్త్రజ్ఞులు యీ వ్యాధి నివారణకు మన వైద్యులు కనుగొన్న కొన్ని మూలికలను తమ వెంట తీసుకెళ్ళారు.

కీళ్ల నొప్పులకు పనికి వచ్చే ఆయుర్వేద మందులపై స్విట్జర్లాండు, జర్మనీ, బెల్జియంలో పరిశోధనలు చేస్తున్నారు. ఎనిమిది సంవత్సరాలపాటు సరాల వ్యాధితో బాధపడుతున్న రష్యన్ దౌత్యాధికారి కేరళలోని ఒక ఆయుర్వేద వైద్యశాలలో చికిత్సపొంది ఆ వ్యాధినుండి విముక్తి చెందారని డాక్టరు కురూప్ చెప్పారు.

ఆయుర్వేద, సిద్ధ, యునాని కళాశాలలో ప్రవేశానికై అధిక సంఖ్యలో విద్యార్థులు వస్తున్నారు. మద్రాసులోని సిద్ధ కళాశాలలో 80 సీట్లు మాత్రమే వుండగా యీ యేడాది రెండువందల దరఖాస్తులు వచ్చాయి. 60 శాతం కంటే తక్కువ మార్కులుగల విద్యార్థులకు ఇలాంటి కళాశాలలో సీట్లు లభించడం దుర్లభమని డాక్టరు కురూప్ అన్నారు.

దేశంలో దాదాపు రెండువేల ఆయుర్వేద, యునాని మందుల ఫ్యాక్టరీలు సంవత్సరానికి 80 కోట్లు రూపాయలు విలువ చేసే "తైలం", "లేహ్యం", "భస్మా" లను తయారు చేస్తున్నాయి.

పంచాంగం

సోమవారం-నవంబరు 25

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనంద నామ సంవత్సర కార్తీకశుక్ల ఏకాదశీరాత్రి గం. 10-32 నిం॥ల వరకు తదుపరి ద్వాదశి ఉత్తరాభాద్ర మధ్యాహ్నం గం 1-12 నిం॥ల వరకు తర్వాత రేవతి. వర్జ్యం రాత్రి గం 1-50 నిం॥ల నుండి గం. 3-32 నిం॥ల వరకు

దినమంతయూ సర్వసాధారణముగా శుభము

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు క్రీడారంగ సంబంధ విషయములూ, బహిరంగ సభలకూ శుభము

వ్యాపారరంగం - పిండి బంగారములు పాకులు, క్షీర దధి పాచ్చును నూనెలు, నూనె గింజలు పత్తి జనపనార యత్నతథముగా న

ఇథియోపియాలో 60 మంది మాజీమంత్రులు, అధికారులకు మరణశిక్ష విధింపు

అడ్డిస్‌అబాబా, నవంబర్ 24 (రాయిటర్)

60మంది మాజీ మంత్రులు, అధికారులపై నిన్నరాత్రి మరణశిక్ష అమలు జరిపినట్టు ఇథియోపియా సైనిక పాలకులు నేడు ప్రకటించారు.

మరణశిక్షకు గురిఅయిన వారిలో పూర్వపు సైనిక స్థితుల్వాధినేత లెఫ్టినెంట్ జనరల్ అమాన్‌అండమ్, ఇద్దరు మాజీ ప్రధానులు ఉన్నట్లు ఇథియోపియా ప్రసారం పేర్కొన్నది.

వివిధ అరోపణలపై పూర్వపు మంత్రులు అధికారులు మొత్తం 200 మందిని ప్రస్తుతపరిపాలకులు అరెస్టు చేశారు.

స్కాయింగులో శిక్షణ

న్యూఢిల్లీ, నవంబరు 24

గుల్మార్గులోని అఖిలభారత స్కాయింగ్ పర్యవేక్షణ విషయాల సంస్థస్కాయింగులో స్వల్పకాలిక శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నది. 1974 డిసెంబరు 20వ తేదీ నుండి 1975 మార్చి 28వ తేదీవరకు తరగతులను నిర్వహిస్తారు. భారతదేశంలో విద్యాభ్యాసం చేస్తున్న పాఠశాలలు కళాశాలల విద్యార్థులు, ఎన్.సి.సి. క్యాడెట్లు, 30 సంవత్సరాలకన్నా తక్కువ వయసుకల భారతీయులు 500 రూపాయల రాయితీ ఫీజు చెల్లించవలసి వుంటుంది. ఇతరులు 1000 రూపాయం ఫీజు చెల్లించాలి.

INTERMEDIATE
(ARTS, COMMERCE, SCIENCE)
APRIL 1975

Candidates intending to take the Intermediate examination of the Board of Intermediate Education (A.P.) in April '75 privately are advised to join us on or before 12-12-1974. Candidates should have passed their Matriculation or S.S.C. examination from any recognised Board or University in April '73 or before.

Classes in Arts and Commerce for private candidates and special coaching in Science for regular students (studying intermediate Colleges) have since commenced and are running in full swing. Separate classes for girls.

Postal tuition and Affiliation provided. Course books, guides Syllabus, question papers etc., available in our Book-stall.

PEOPLE'S TUTORIAL COLLEGE
Gunfoundry Road, Hyderabad.
Ph. No. 34936.

రోజు 2 ఆటలు: 6.30, 9.30
ప్రతి శని, ఆది సెలవురోజులలో
మధ్యాహ్నం 3 గంటలకు మ్యాట్నీ గలదు.
నేడే చూడండి
"బాంబే సర్కస్"
హైదరాబాదు గోషామహల్ గ్రౌండ్‌లో
ఫోను: 57400
అడ్మిషన్ రేటు స్పెషల్ రు. 5/- మొదటి తరగతి రు. 3-50 రెండవ తరగతి రు. 2-50 గ్యాలెరీ రు. 1-50
పిల్లలకు 3 నుండి 10 సంవత్సరాల మధ్య రు. 3-50, రు. 2-50, రు. 1-50
రు. 1/- మాత్రమే
అడ్వాన్స్ బుకింగ్:
ఉదయం 9-00నుండి రాత్రి 8-00గం. మధ్య రు. 5/- మరియు రు. 3-50/-
తరగతులకు మాత్రమే
అన్నితరగతులలో స్త్రీలకు ప్రత్యేక బుకింగ్ ఏర్పాటు గలదు.
గ్యాలరీలో స్త్రీలకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాటు గలదు.
కారు పార్కింగ్ సౌకర్యాలు గలవు.
(IZRA)

చక్కెర, అధికోత్పత్తిని ప్రోత్సహించే రాయితీల ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 24

వచ్చే చెరకు పంట కాలంలో పంచదార వుత్పత్తిని పెంచేందుకు వీలుగా 1971-72లో మొదటిసారిగా పంచదార వుత్పత్తిని ప్రారంభించిన కర్మాగారాల విషయంలో ఎక్సైజు సుంకంలో రాయితీలన్నీ ఇచ్చే వివరమైన పథకాన్ని ప్రభుత్వం ప్రకటించింది.

ఈ పథకం ప్రకారం గత సంవత్సరం అక్టోబర్, నవంబర్ మాసాలలోకన్నా ఈ సంవత్సరం అక్టోబర్, నవంబర్ మాసాలలో ఎక్కువగా వుత్పత్తి చేసిన పంచదారకు, లేవీ పంచదారకు క్వింటాలుకు రూ.-16ల వరకు, స్వేచ్ఛా విపణిలో విక్రయించే పంచదారకు క్వింటాలు రూ॥60ల వరకూ ఎక్సైజు సుంకంలో రాయితీలు లభిస్తాయి.

సంవత్సరాంతానికి కర్మాగారాలు ఈ సంవత్సరం చేసిన ఉత్పత్తి గత సంవత్సరం వుత్పత్తితో సమానంగాకానీ, లేదా ఎక్కువగా కాని వున్న పక్షంలో అక్టోబర్, నవంబర్ మాసాలలో ఎక్కువగా వుత్పత్తి చేసిన పంచదారకు ఈ కాలంలో అదనపు రాయితీలు లభిస్తాయి. స్వేచ్ఛా విపణి పంచదారకు క్వింటాలుకు రూ॥22ల చొప్పున, లేవీ పంచదారకు క్వింటాలుకు రూ॥6ల చొప్పున ఈ అదనపు రాయితీ లభిస్తుంది.

ఈ సంవత్సరం డిసెంబర్ మాసం నుంచి వచ్చే సంవత్సరం సెప్టెంబర్ మాసం వరకు అదనంగా వుత్పత్తిచేసే పంచదార విషయంలో పరిష్కరణ ప్రతిపదికపై రాయితీలు లభిస్తాయి. గత సంవత్సరం సగటు వుత్పత్తికన్నా 7.5 శాతం ఎక్కువ వుత్పత్తి చేసినట్లయితే స్వేచ్ఛా విపణి పంచదారకు క్వింటాలుకు రూ॥20ల చొప్పునా, లేవీ పంచదారకు రూ॥5ల చొప్పునా రాయితీలు లభిస్తాయి. ఆ తరువాత 10 శాతం అదనపు వుత్పత్తికి స్వేచ్ఛా విపణి పంచదారకు క్వింటాలుకు రూ॥40ల చొప్పున, లేవీ పంచదారకు రూ॥10ల చొప్పున రాయితీలు లభిస్తాయి. అదనపు వుత్పత్తి 17.5 శాతం దాటి 27.5 శాతం లోపు వున్నట్లయితే స్వేచ్ఛావిపణి పంచదారకు రూ॥50ల చొప్పున, లేవీ పంచదారకు క్వింటాలుకు రూ॥14ల చొప్పున రాయితీలు లభిస్తాయి నపువుత్పత్తి27.5శాతందాటి37.5 శాతం, అదవున్నట్లయితేస్వేచ్ఛావిపణిపంచదారకు లోపుక్వింటాలుకు రూ॥60లచొప్పునా, లేవీ పంచదారకుక్వింటాలుకురూ॥18లచొప్పునా అదనపు వుత్పత్తి 37.5 శాతం దాటినట్లయితే స్వేచ్ఛా విపణి పంచదారకు క్వింటాలుకు రూ॥82ల చొప్పునా, లేవీ పంచదారకు రూ॥22ల చొప్పునా రాయితీలు లభిస్తాయి.

1971-72లో మొదటిసారిగా వుత్పత్తి ప్రారంభించిన కర్మాగారాలకు మాత్రమే ఈ రాయితీలు వర్తిస్తాయి.

1973-74లో ఏడేసి కాలంలో పంచదార వుత్పత్తి ఏపీలేనట్లయితే1974-75లో అదే కాలంలో వుత్పత్తిచేసే పంచదారకు రాయితీలు లభించవు.

ఈ పథకం పర్యవుకు సంబంధించిన ప్రకటన విడిగా విడుదల చేయబడుతున్నది.

రైల్వే జనరల్ మేనేజర్ల సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 24

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న కాలంలో సాధించవలసిన లక్ష్యాలకు సంబంధించి ఏర్పడిన పరిస్థితిని గురించి, రైలు పెట్టెల నుండి, ఇంజన్లనుండి పూర్తి ప్రయోజనాన్ని పొందేందుకు తీసుకొనవలసిన చర్యల గురించి వివిధ మండలాల జనరల్ మేనేజర్ల సమావేశంలో చర్చించారు.

మే నెల సమ్మె తరువాత క్రమంగా పెరుగుతున్న సరకుల రవాణా ఇంకా పెరుగుతుందనే విశ్వాసాన్ని జనరల్ మేనేజర్లు ప్రకటించారు రవాణాద్వారా లభించే ఆదాయం పెరుగుతుందని జనరల్ మేనేజర్లు ఆశాభావంతో ఉన్నప్పటికీ, ఖర్చులను తగ్గించేందుకు, మరికొంతపొదుపును పాటించేందుకు వారు చర్యలు తీసుకొంటున్నారు.

చమురు సంక్షోభం కారణంగా ఆవిరి ఇంజన్లనుకొనసాగించాలనే తమనిర్ణయాన్ని రైల్వేబోర్డు ప్రకటించింది.

సకాలంలో రైళ్ల రాకపోకలకు సంబంధించి 90 శాతం లక్ష్యాన్ని ఈ సంవత్సరాంతంవరకు సాధించేందుకు సాధ్యమైన చర్యలనన్నింటినీ తీసుకోవడం జరుగుతుందని జనరల్ మేనేజర్లు హామీ ఇచ్చారు.

రైల్వే ఆస్తుల దొంగతనం కారణంగా ఏర్పడే నష్టపరిహారం కేసుల సంఖ్య తగ్గిపోతున్నప్పటికీ, ఇంకా చేయవలసిందేంతో ఉందని సమావేశంలో అభిప్రాయపడ్డారు. రాష్ట్రప్రభుత్వాలతో పనిచేస్తున్న రైల్వే రక్షకసిబ్బందిని రైల్వేఆస్తుల రక్షణకొరకు పూర్తిగా వినియోగించుకోవడం జరగటం లేదని జనరల్ మేనేజర్లు అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని రాష్ట్రప్రభుత్వాలతో చర్చించాలని నిర్ణయించారు.

రైల్వేలలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తీసుకోవలసిన చర్యలను నిర్ణయించడానికి ముగ్గురు జనరల్ మేనేజర్లతో కూడిన ఒక సంఘాన్ని ఏర్పాటు చేయ్యాలని రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ఈవేళ ఇక్కడ రైల్వే జనరల్ మేనేజర్ల సమావేశంలో సూచించారు. ఈసమావేశం మొన్నటినుండి జరుగుతున్నది.

క్రీడల అభివృద్ధిలో ప్రముఖపాత్ర వహిస్తున్న రైల్వే, రక్షణ మంత్రిత్వ శాఖలు జాతీయ, అంతర్జాతీయ క్రీడా రంగాలలో దేశానికి అఖండకీర్తిని ఆర్జించిపెట్టాయని పేర్కొంటూ శ్రీ మిశ్రా ఈ రంగంలోని ప్రతిభావంతులను మరింతగా ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకచర్యలు తీసుకోవాలని అన్నారు.

ఫెడరేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(రామగుండం డివిజన్ : గోదావరి ఖని)
సివిల్ ఇంజనీరింగ్‌శాఖ
పి ఒ గోదావరి ఖని జిల్లా : కరీంనగర్ (ఆ. ప్ర)
టెండర్ నోటీసు నెం : ఆర్ జి పి/సి ఇ/17/74
తేది: 12-11-1974
టెండరు కోరుతూ ప్రకటన
1. దిగువ తెల్పిన పనులకు సి. పి. డబ్ల్యు. డి. రాష్ట్ర పి. డబ్ల్యు. డి. ఎస్. ఇ. ఎన్. రైల్వేలు మరియు భారత ప్రభుత్వ సంస్థల్లో ఆమోదంపొందిన సరైన తరగతి కంటాక్టర్లనుండి నిర్ణీత ఫారంలో సీల్డు ఐటమ్ రేటు టెండర్లు17-12-1974 మధ్యాహ్నం 15-00 గంటలవరకు గోదావరి ఖని. సైట్ ఆఫీసులోని కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంటే స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 15-30 కు హాజరయ్యే టెండరుదార్లు లేదా వారి ఆమోదిత ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	టెండర్ ఖరీదు	టెండర్ డిపాజిట్	ఎర్నెస్ట్ మనీ డిపాజిట్	పని పూర్తి కాలం
		రు.	రు.	రు.	
1.	ఫ్యాక్టరీ వరద నీరు డ్రెయిన్లు నిర్మించుట.	6,75,360/-	6,760/-	50 మరియు సేల్స్‌టాక్స్	9 నెలలు

8. టెండర్ డాక్యుమెంట్లు గోదావరి ఖనిలోని మాసైట్ ఆఫీసు నుండి 25-11-74 నుండి 16-12-74 వరకు పనిరోజుల్లో వారంరోజులు ఉ: 9-00నుండి సా: 4-00 గంటలు శనివారాలు ఉదయం 9-00 నుండి 12-00 గంటలవరకు పొందవచ్చును టెండరు డాక్యుమెంటు పోస్టుద్వారా పంపబడదు మరియు మార్చబడదు.
4. అఖిలాషగల టెండరుదార్లు టెండరు డాక్యుమెంటు ఖరీదుచెల్లించి పనులు చేసినట్లుగా సాక్ష్యాధారంగల డాక్యుమెంటు, సర్టిఫికెటు పంపవలెను
(కె పి తివారి)
కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్

సహాయ కార్యక్రమాలకై రాష్ట్రాలకు నిధులు

ప్రణాళికా కేటాయింపులోనుండే సర్దుబాటు చేయాలని కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 24 (పి.టి.ఐ)

వరదలు లేక అనావృష్టి సందర్భాలలో ఇకమీదట కేంద్రసహాయం ఆయా రాష్ట్రాల ప్రణాళికా కేటాయింపుల నుండి రుణాల రూపంలో మాత్రమే ఉంటుందని అధికార ప్రకటన పేర్కొంటున్నది.

ఆవిధంగా అడ్వాన్సు రూపంలో ఇచ్చే మొత్తాన్ని ఆ మరుసటి సంవత్సరం ఆయా రాష్ట్రాలకు ప్రణాళికా నిమిత్తం ఇచ్చే సహాయం లోమినహాయిస్తారు.

ఈ సంవత్సరం కొత్త విధానం క్రింద ఏ రాష్ట్రానికి ఇంతవరకు సహాయం చేయలేదు.

అరవైనాన్స్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగానే ఈ విధానాన్ని కేంద్రం రూపొందించినది.

సహాయ కార్యక్రమాల క్రింద ఏటా మొత్తం 50 కోట్ల మేరకు మొత్తంఖర్చును ఫైనాన్స్ కమిషన్ ఆమోదించింది. 1972-73 లో 318 కోట్ల రూపాయల వ్యయంపట కమిషన్ తీవ్ర ఆక్షేపణ తెలిపింది.

సహాయ కార్యక్రమాల క్రింద కేంద్ర సహాయాన్ని వినియోగించుకోవడం నిరర్థకమైన పద్ధతని సాగినదని ఆవిధానాన్ని ఆమూలాగ్రంగామార్చాలనికమిషన్ సూచించింది.

వృద్ధురాలిని మోసం చేసిన వ్యక్తినుండి నగల స్వాధీనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 24

నిజామాబాద్‌కు చెందిన ఒకవృద్ధురాలు తన నగలను పోగొట్టుకొని తిరిగి పొందగలిగిన సంఘటన ఒకటి ఇటీవల ఇక్కడ జరిగినది.

నిజామాబాద్‌నుండి నగరానికి రైలులో వస్తుండగా ఈమెను ఒకవ్యక్తి మోసగించి, నగలను కాజేశాడు.

సికిందరాబాద్‌లోగల తన తాబట్టువు ఇంటికి ఈమె వెళ్ళవలసి ఉంది. అదేరైలు పెట్టెలో ప్రయాణం చేస్తున్న ఈవ్యక్తి ఆమెను నమ్మించి, ఆమె ఆమెతోబుట్టువు ఇంటికి తీసుకపోతానని మాట ఇచ్చాడు. అంతేకాకుండా బస్తీలో దొంగలు ఉంటారనీ, నగలు పెట్టెలో దాచుకొమ్మని సలహా ఇచ్చాడు. ఈ మాటలు నమ్మిన ఆమె, అతడు చెప్పినట్లుచేసింది.

చివరకు సికిందరాబాద్ స్టేషన్‌లో దిగిన తరువాత ఆమె పెట్టెను మోసినట్టు నటించి, అతడు దానితో సహా పారిపోయాడు.

ఆతరువాత ఆమె లబోదిబో మంటూ మహంకాళి పోలీసుస్టేషన్‌కు వెళ్ళి తన గోడునంతా చెప్పుకొంది.

ఇంతలో అదేరాత్రి అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక యువకుణ్ణి గస్తీ పోలీసులు పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చారు. అదృష్టవశాత్తు అతడు వృద్ధురాలి నగలు దొంగిలించినతనే కావడంతో అక్కడే ఉన్న ఆమె అతన్నిగుర్తించింది.

పూర్వ సంప్రదాయాల్లోని మంచిని నేటియుగానికి అనువర్తించుకోవాలి

మహిళలకు ప్రధానిఇందిర ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబర్ 24 (పి.టి.ఐ)

ప్రాచీన సంప్రదాయాలలో ఏవి విలువైనవో, అన్నికాలాలకు వర్తించేవో వాటిని ఆధునిక యుగంలోని మంచివాటితో మేళవించుకోవడం విద్యావంతులైన మహిళల గురుతర బాధ్యతలలో ఒకటని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న అన్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన అతి పురాతనమైన ఇంద్రప్రస్థ మహిళాకళాశాల స్వర్ణోత్సవాలలో పాల్గొంటూ ఆమె పెపిరంగా అన్నారు.

విద్యావిధానాన్ని ఆమూలాగ్రంగా మార్చవలసిన ఆవశ్యకత గురించి ఆమె నొక్కిచెప్పారు. అయితే ప్రస్తుత విధానంలో పతి విషయం చెడుగా ఉన్నదని భావించరాదని ఆమె అన్నారు.

రాష్ట్రస్థాయి విత్తనాల కార్పొరేషన్ ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 24

విత్తనాల క్షేత్రాలను నిర్వహించి, రైతాంగానికి మేలిరకం విత్తనాలను సరఫరాచేసే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం కేంద్ర విత్తనాల కార్పొరేషన్ పద్ధతిలాగా రాష్ట్రస్థాయిలో ఒక విత్తనాల సంస్థను ఏర్పాటు చేసింది.

ప్రస్తుతం ప్రభుత్వఆధ్వర్యంలోని విత్తనాల క్షేత్రాలను ఈ కార్పొరేషన్ నిర్వహిస్తుంది.

కార్పొరేషన్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లకుగాను ఒక ప్రత్యేకాధికారిని నియమించారు.

అమెరికన్ స్కూళ్లలో ఆసియా దేశాల సంస్కృతి అధ్యయనం

వోషికోష, (విస్కాన్సిన్), నవంబరు 24

దక్షిణాసియాపై కొత్తగా ఒక సాధారణ సదస్సు జరిగింది అమెరికన్ సెకండరీ స్కూళ్లలో భారత ఉపఖండపు విషయాల బోధనను ప్రవేశపెట్టటానికి ఈ సదస్సు తోడ్పడింది.

"ఈ దేశంలో ఇలాంటిది జరగటం ఇదే మొదటిసారి" అని మాడిసన్‌లోని విస్కాన్సిన్ యూనివర్సిటీ కాలేజి ప్రిన్సిపాల్, ఈ సదస్సు సహ-అధ్యక్షులు నగర్ డాక్టర్ జాన్ ఎఫ్ రివర్సు చెప్పారు.

ఈ సదస్సుకి బోధకులైన పలువురు భారతీయులు, దక్షిణాసియా విషయాల బోధనను మామూలు పాఠ్యాంశాలలో చేర్చవలసిందిగా సూచన చేశారు. ఈ సూచనను యూనివర్సిటీ పరిశీలిస్తుంది.

విస్కాన్సిన్ యూనివర్సిటీ వోషికోష్ కాలేజీలో నవంబరు మధ్యలో జరిగిన ఈ రెండు రోజుల సదస్సులో అమెరికన్ కెనడియన్ యూనివర్సిటీలకు చెందిన, వివిధ అంశాలలో బోధిస్తున్నవందమందికి పైగా స్కాలర్లు పాల్గొన్నారు. వీరిలో దక్షిణాసియా ప్రాంతాలకుచెందినవారు అరుగురు ఉన్నారు. ఈ సదస్సులో చర్చలు ముఖ్యంగా భారతదేశపు వ్యవహారాలపై జరిగాయి.

సుమారు 50 మంది సెకండరీ స్థాయి ఆచార్యులు కూడా ఇందులో పాల్గొన్నారు. సెకండరీ స్కూళ్లలో చరిత్ర సోషలిస్టడీస్‌లో దక్షిణాసియాకుసంబంధించిన అంశాలను ఎక్కువగా చేర్చేందు అధ్యాపకులను ప్రోత్సహించటం ఈ సదస్సు లక్ష్యాలలో ఒకటి

దీని మరొక లక్ష్యం, దక్షిణాసియా విషయాలలో పాండిత్యాన్ని అభివృద్ధి పరచటం అన్నారు డాక్టర్ రివర్సు. విస్కాన్సిన్ రాష్ట్రంలోనిగా అగు మాడిసన్‌లోని యూనివర్సిటీ దక్షిణాసియా అధ్యయన కేంద్రం లక్ష్యం కూడా ఇదే.

ఈ సదస్సు మరొక సహ-అధ్యక్షుడు, వోషికోష్ కాలేజికి చెందిన డాక్టర్ శ్యామ్ ఎస్. భాటియా, ముఖ్యంగా ఇండియాకు సంబంధించి ఆర్థిక, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక, తాత్విక అంశాలపై 50 మందికి పైగా పండితులు పత్రాలను సమర్పించారని చెప్పారు.

ఆకాశవాణి
మంగళవారం, నవంబర్ 26

హైదరాబాద్ -ఎ

ఉ: ప్రసారము 1
3-00 వందేమాతరం 6-02 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 పొలం పనులు 6-55 జంతుసమ్మేళనం 7-15 సంగీత శిక్షణ 7-30 సంగీత సుధ 7-40 ప్రాంతీయ వార్తలు 7-45 చిత్రసీమ 8-20 కె. సుబ్రహ్మణ్యం & వయోలిన్ 9-00 సంస్కృతములో వార్తలు 9-05 వార్తాలేఖ 9-10 ప్రసార సమాప్తి.

మ: ప్రసారము 2
11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 సంగీత సుధ 12-20 హిందీపాఠం 12-40 కార్మికులకార్యక్రమము 1-10 చిత్రసీమ 1-25 పాడి-పంట 1-30 వనితావాణి 1-59 వాతావరణ సూచన 2-10 ఉన్నత పాఠశాలలకు 8వ తరగతికి ఆంగములో పాఠాలు 2-30 ప్రసార సమాప్తి.

సా: ప్రసారము 3
5-30 కర్ణాటక సంగీతం 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉరూలో వార్తలు 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామసీమలు 6-55 మాటామంతి 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.40 సేవ్యసమాచారం 7-45 కవితా స్రవంతి 8-00 నాటిక (పుదాసునుండి రిలే) 8-30 సంగీతసుధ 9-15 వార్తా గోష్ఠి 9-45 ఫిల్మ్ ట్యూన్లు 10-00 కర్ణాటక సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -బి

ఉ: ప్రసారము 1
6-30 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-40 ఈశ్వరఅల్లా తేరేనామ్ యువవాణి 7-05 లలిత సంగీతం 7-30 చిత్రసీమ 7-50 విద్యార్థి లోకం 8-10 కర్ణాటక సంగీతం 8-25 ఫిల్మ్‌గానే 9-00 దీపాలి నాగ్ 9-30 ప్రసార సమాప్తి.

మ: ప్రసారము 2
1-45 వాద్యసంగీత 2-00 ఫిల్మ్‌గానే 2-20 ఫిల్మ్‌గానే 2-30 స్త్రీలకు 3-05 ప్రసారి సమాప్తి

సా: ప్రసారము 3
యువవాణి 5-30 హిందూస్తానీ సంగీతం 5-45 చిత్రసీమ 6-10 రంగుల తెర 6-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉరూ) 6-60 ఫిల్మ్‌గానే 7-00 కర్ణాటక సంగీతం 7-30 పాశ్చాత్య సంగీతం 7-50 కిడాలోకం 8-05 సంగీతం (హిందీ) 8-15 వార్తా ప్రసారం 8-15 రాగవైవిధ్య 8-30 పార్టీమంటులో నేడు 9-00 దీపాలి నాగ్ 9-30 నారంగ్ (ఉరూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి

సికిందరాబాద్ కాలేజీ విద్యార్థుల ఉత్తరదేశయాత్ర
సికిందరాబాద్, నవంబర్ 24 కాలేజి విద్యార్థుల బృందం ఉత్తరదేశ యాత్రకై ఇటీవ తేదీ సాయంత్రం బయలు సికిందరాబాద్ లోని అంధ్ర సెన్సు కాలేజి బయలుదేరుతున్నది

హైదరాబాదు పిలుపు
సంప్రదించండి

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ,
వైద్య వాచస్పతి
గుండెబాధలు, నరముల బలహీనత, జీర్ణలోపాలు, రక్తము విషమగుట, ఇన్సోమ్నియా, హిస్టీరియా, చక్కెర వ్యాధి, ల్యూకోడెర్మా, పిడుగు, ఆస్థమా, పైల్స్, సైనస్, పక్షవాతం
మరియు అసాధ్యమురాని ఇతర వ్యాధులకు
హైదరాబాదు:- డిశంబరు 2 మరియు 3 తేదీలలో ఉదయం 8-00 నుండి 1-00 గంటల మరియు సాయంత్రం 4-00 నుండి 7-00 గంటల వరకు, తాజ్‌మహల్ హోటల్, సంగీతకళాశాల. ఫోను: 40151.
పై తేదీలను గమనించి వీరి వైద్య సలహాను పొందండి!
సమయానికి చేరుకోవటానికి వీరు విమానంలో ప్రయాణం చేస్తారు.
KALPA PHARMACY
Navratna Chowk, JULLUNDUR CITY (Punjab).

సవంతములైన మామిడి పండ్లు ఎక్కువ ధరగా వుంటాయి
క్రిమి సంహారక మందుల వల్లనే మేలిరకం మామిడి పండ్లు


లెబేసిడ్
అన్ని మామిడి పురుగులను, ఈగ బోతులను అదుపులో పెడుతుంది. చాల తక్కువ విషకారియైన లెబేసిడ్‌ను మిక్స్‌చ్లోయర్‌తో చల్లండి.

మోరెస్టాన్
అధునాతనమై, ఎక్కువ విషకారిగాక, ప్రత్యేక ఉత్పత్తిగల మోరెస్టాన్, బూడిద తెగుళ్ళనుండి, మైట్ (ఎఱుపేల) బారి నుండి రక్షిస్తుంది.


పాలిథియాన్
హోవర్స్, పుష్ప కీటకాల బాధా నివారణకై, తక్కువ విషకారియైన క్రిమినాశక మందు పాలిథియాన్‌ను మిస్ట్‌బ్లోయర్‌తో చల్లండి.
ఎప్పుడూ లెబేసిడ్, మోరెస్టాన్, పాలిథియాన్ వాటి ప్రతి ప్యాకుతో వున్న కరపత్రాన్ని బాగా చదివి అందులో చెప్పిన ప్రకారం వాడండి.
BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు
ఫలవంతమైన, లాభదాయకమైన మామిడిపంటకు కావాలి
4/212 (753)

దేశంలోవరిధాన్యోత్పత్తిపెరుగుదల

గత సంవత్సరం దేశంలో 4 కోట్ల 87 లక్షల టన్నుల వరిధాన్యం ఉత్పత్తి అయింది. అంటే, స్వాతంత్ర్యానంతరం వరిధాన్యోత్పత్తి రెండింతలకు పైగా పెరిగిందన్నమాట. ఉత్పత్తి ఇలా పెరగడానికి గత ఇరవై అయిదేళ్ళలో వ్యవసాయ రంగంలో జరిగిన పరిశోధన కృషి ప్రధాన కారణం. వాతావరణ పరిస్థితులు కూడా ఉత్పత్తి పెరుగడలకు దోహదం చేశాయనే చెప్పాలి

1950-1959 సంవత్సరాల మధ్య కాలంలో వరిధాన్యోత్పత్తి సంవత్సరానికి 2కోట్ల 6లక్షల టన్నులనుంచి 3 కోట్ల 17 లక్షలటన్నుల వరకు ఉన్నది 1960. 1969 మధ్య ఈ ఉత్పత్తి సంవత్సరానికి 3కోట్ల 4లక్షల టన్నులనుంచి 4 కోట్ల 4 లక్షల టన్నులవరకు ఉన్నది. 1969. 1970లో 4కోట్ల 6లక్షలు. 1970-71లో 4కోట్ల 32లక్షల టన్నులు. 1971-72లో 4కోట్ల 81లక్షల టన్నులు. 1972-73లో 3కోట్ల 86లక్షల టన్నులు 1973-74లో 4కోట్ల 87లక్షల టన్నుల వరిధాన్యం పండింది. 1970తరువాత వరిధాన్యోత్పత్తి బాగా తగ్గిన సంవత్సరం 1972-73 1972-73లో ఉత్పత్తి ఇంతగా పడిపోవడానికి తీవ్రమైన అనావృష్టి పరిస్థితులు కారణం. 840 జిల్లాలలో 280 జిల్లాలు అనావృష్టి పరిస్థితులకు గురయ్యాయి

1966 తరువాత దూముల ఉత్పాదన శక్తి విశేషంగా పెరిగింది. 1960 లో హెక్టారుకు సగటున 880 కిలోగ్రాముల ధాన్యం ఉత్పత్తి అయింది. కాగా 1970-1974 మధ్యకాలంలో సగటు ఉత్పత్తి హెక్టారుకు 11 వందల కిలోగ్రాములకు పెరిగింది

వరిపండించే కింద ఉన్నటూమి విస్తీర్ణం 1949-50, 1973-74 మధ్యకాలంలో 3 కోట్ల 6లక్షల 20వేల హెక్టార్లనుంచి 7 కోట్ల 80లక్షల వయ్యి హెక్టారుకు పెరిగింది. పంటవేసిన టూమి విస్తీర్ణం 25 శాతం మాత్రమే పెరిగినా ఉత్పత్తిదాదాపు [illegible]

వరిధాన్యానికి సంబంధించిన పరిశోధన మనదేశంలో 1918లోనే ప్రారంభమైంది. 1924లో బెంగాల్ మద్రాసులలో వరి పంటకు సంబంధించిన ఇదరు నిపుణుల నియమించబడ్డారు ఈనాడు దేశంలో వరిధాన్యానికి సంబంధించిన పరిశోధనజరుపుతున్న కేంద్రాలు, ఉపకేంద్రాలు వందకు పైగా ఉంటాయి. 1965లో తైచుంగ్ (సెడిప్)-1 రకం వరిపంగి ధాన్యం ప్రవేశపెట్టారు తరువాత ఐ.ఆర్-8 రకం వంగ ధాన్ని విడుదలచేశారు. హెక్టారుకు ఏడెనిమిది టన్నుల దిగుబడి నివ్వగల వంగడాలు ఇవి అప్పటినుంచి మన వ్యవసాయ శాస్త్రజ్ఞులు మరిన్నోరకాలవరివంగడాలను రూపొందించారు ఇవి క్రిమికీటకాలనూ, తెగుళ్ళనూ బాగా నిరోధించగలుగుతాయి. తక్కువకాలంలో పంటకు వచ్చేరకాల వంగడాలుకూడా ఉన్నాయి.

వరివెయడం సాధారణంగా వానాకాలంలోనే జరుగుతుంది ఇదివరలో దీనివలో వరివేయడం దాదాపు జరిగేదికాదని చెప్పవచ్చు అయితే, ఈనాడు కేసవిలో సుమారు 16లక్షల హెక్టార్ల విస్తీర్ణంగల పొలంలో వరి పండిస్తున్నారు

ఇంతవరకు వరిపండించని పంజాబ్, హర్యానాలాంటి ప్రాంతాలలో ఇప్పుడు వరి పండిస్తూ ఉండడం గమనించదగ్గ విషయం. తక్కువ సమయంలో పంటకు వచ్చే వంగడాలవల్ల దేశంలోని అనేక ప్రాంతాలలో సంవత్సరానికి రెండు పంటలు పండించటం సాధ్యమవుతున్నది దక్షిణ ప్రాంతంలో కొన్నిచోట్ల సంవత్సరానికి మూడు పంటలుకూడా పండిస్తున్నారు.

ప్రపంచము యొక్క ప్రప్రథమ డెటర్జెంట్ ఉతికే బార్
సూపర్ 777
హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో
క్రొత్తది!


సూపర్ 777 ఉతుకు ప్రపంచములో చమత్కారమైనది!
ఇది క్రొత్త పార్ములా. దీనికి ఎక్కువ బట్టలను ఎక్కువ తెల్లగా, ఎక్కువ శుభ్రముగా ఉతికే సామర్థ్యము ఉన్నది—కరకు నీళ్ళలో కూడా! దీని వర మామూలు బార్ సబ్బుల కంటె తక్కువ కూడా!
ఒక క్రొత్త రకపు ఉతికే బార్‌ను వాడడము ప్రారంభించండి—
సూపర్ 777 డెటర్జెంట్ ఉతికే బార్!
shilpi dm 3/74 TEL

నష్టంతో నడుస్తున్న రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమలకార్పొరేషన్

వ్యవస్థలో తీవ్రమైన మార్పులు అవసరమని మంత్రి పురుషోత్తమరెడ్డి హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 24

వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ వ్యవస్థలో తగు మార్పులుచేసి దాని నిబ్బందిని తగ్గించవలసిన అవసరం లేకుండా, అది లాభసాటిగా నడచేలా చేయవలసిన ఆవశ్యకత కలదని వ్యవసాయ పరిశ్రమల శాఖ మంత్రి వి. పురుషోత్తమరెడ్డి పేర్కొన్నారు. ఈ సంస్థ లాభసాటిగా నడచేలా చేయడానికి నిబ్బందిని తగ్గించడం పరిష్కారమార్గం కాదని ఆయన అభిప్రాయపడినారు.

వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ నిబ్బంది సంఘం నాలుగవ వార్షిక సభలో ప్రసంగిస్తూ ఈ కార్పొరేషన్‌కు నాలుగున్నర కోట్ల రూపాయల విలువచేసే లాభసాటికాని యంత్రసామగ్రి ఉన్నదని రాష్ట్రములో వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధికి గాను ప్రత్యేకించిన ఐదుకోట్లరూపాయలలో పై యంత్ర సామగ్రిని కొనగోలు చేశారు. మిగతా డబ్బుతో ఏమి చేయలేక పోతున్నారని మంత్రి వివరించారు.

ఈ కార్పొరేషన్ నిబ్బందిలో 170 మందికి వాస్తవంగా పనిలేదని, వారిని కూర్చోపెట్టి వేతనాలు ఇస్తున్నారని, కార్పొరేషన్ నిబ్బంది చేస్తున్న పనివల్ల ఈసంస్థ లాభసాటిగా నడవడం లేదని, ప్రస్తుత ఇది ఆర్థిక క్లిష్టతలను ఎదుర్కొంటున్నందున ఉద్యోగులు కష్టించిపనిచేసి నష్టాలను పూడ్చి లాభాలను సాధించగలుగితే తప్ప ప్రభుత్వం దీనిని ఎక్కువ కాలం కొనసాగించగలుగడం అసాధ్యమని మంత్రి హెచ్చరించారు.

ఈకార్పొరేషన్ సమస్యలకు తగు పరిష్కారాన్ని అన్వేషించడానికి ముఖ్యమంత్రి లాల ఆసక్తిని చూపుతున్నారని కార్పొరేషన్ చైర్‌మెన్‌ను తమను హర్యానా, గుజరాత్ రాష్ట్రాలకు వెళ్ళి అక్కడి వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్లు పనిచేస్తున్న తీరును పరిశీలించి ఈకార్పొరేషన్‌లో తగు మార్పులను తీసుకొనిరావాలని అభిలషిస్తున్నారని మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి తెలిపారు.

ఎరువులు క్రిమి సంహారకాల పంపిణీ కార్యక్రమానుకూడా ఈకార్పొరేషన్‌కు అప్పగించ దలుస్తున్నామని లాభసాటిగా లేని యంత్ర సామగ్రిని తీసివేయడం వంటి చర్యలద్వారా ఇది సమర్థంగా నడచేలా చేయాల్సిఉందని ఈ కార్పొరేషన్ వ్యవహారాలను సరిదిద్దడంలో నిబ్బంది సహకరించాలని మంత్రి కోరారు.

కార్పొరేషన్ చైర్‌మెన్ ఎం. నారాయణ రెడ్డి పసంగిస్తూ ఎక్కువ నిబ్బంది తక్కువ పనివల్ల ఈ కార్పొరేషన్ నష్టంతో నడుస్తున్నదని నాలుగున్నర కోట్ల రూపాయల విలువచేసే యంత్రాలు వృధాగా పడిఉన్నాయని, డ్రిల్లింగ్ బావులను సాగులోనికి తెచ్చే పనులుకూడా లాభసాటిగా సాగటం లేదని వ్యాపార పద్ధతిలో పనిచేస్తే తప్ప యీకార్పొరేషన్‌ను మూసివేయవలసిన పరిస్థితి ఏర్పడవచ్చని తెలిపారు.

ఈకార్పొరేషన్ నిబ్బంది సంఖ్య 11 వందలు. వారివేతనాలే సారీనా 8కోట్లకుటాయి. ఈఉద్యోగులకు పనిలేదు. డిప్యూటేషన్‌మీద తీసుకొనివచ్చిన నిబ్బందిని తిరిగి వారి శాఖలకు పంపివేయడంవల్ల కొంతభారం తగ్గుతుందని శ్రీ నారాయణ రెడ్డి అన్నారు.

ఈకార్పొరేషన్ వ్యవస్థను మెరుగు పరచడానికి కొన్ని ప్రతిపాదనలు చేశామని అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని వానిపై త్వరలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని స్వంతంగా పరిశ్రమలను స్థాపించుకొనదలచే కార్పొరేషన్ నిబ్బందికి స్వయం ఉపాధికల్పన పథకం క్రింద రుణాలు మంజూరు చేయాలని శ్రీ నారాయణరెడ్డి కోరారు.

ఈసభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి కార్పొరేషన్ నిబ్బంది సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించాలని కోరారు. ప్రభుత్వ విధానాలు అమలుకు ఐ. ఎన్. టి. యు. సి. తోడ్పడగలదని ఆయన అన్నారు.

సంగ ప్రధాన కార్యదర్శి జి. గోపాలకృష్ణ నివేదికను అందచేశారు. ఉద్యోగుల సంగానికి గుర్తింపు ఇవ్వాలని సమానకరువుభత్యం ప్రయాణభత్యం ఇవ్వాలని అర్హులయిన వారికి ప్రమోషన్లు లభించాలని కోరారు.

జనవరిలో తపాలా బిళ్లల ప్రదర్శన

హైదరాబాద్, నవంబర్ 24

ఆంధ్రప్రదేశ్ తపాలా మండలం వచ్చే సంవత్సరం జనవరి 11వ తేదీనుండి 14వ తేదీ వరకు ప్రాంతీయ తపాలా బిళ్లల ప్రదర్శనను నిర్వహిస్తుంది. 'అపెక్స్78' పేరుతో ఈ ప్రదర్శన జూబిలీహాలులో జరుగుతుంది. 200 చట్రాలలో (129 సెం. మీ. పొడవు, 98.5 సెం.మీవెడల్పు) తపాలా బిళ్లలను ప్రదర్శించేందుకు సౌకర్యం వుంటుంది. ఈ ప్రదర్శనకు సంబంధించిన వివరాలతో కూడిన పుస్తకం ఈవరకే ప్రచురించ బడింది.

తపాలా బిళ్లలను సేకరించటంలో ఆశక్తి కలవారు ఈ ప్రదర్శనలో ప్రదర్శించేందుకు తమ వద్ద నున్న తపాలా బిళ్లలను పంపవచ్చును. 1975 జనవరి 1వ తేదీ నాటికి 18సంవత్సరాలకప్పుతక్కువ వయస్సు కలవారికి ప్రత్యేక విభాగం వుంటుంది.

ప్రదర్శన కొరకు తపాలా బిళ్లలను పంపగోరేవారు ఈ నెల 30వ తేదీలోగా తమ ప్రవేశ పత్రాలను పంపాలి. ప్రవేశ పత్రాలను, ఇతర వివరాలను ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రధాన తపాలా కార్యాలయాలనుండి, తపాలా కార్యాలయాల డివిజనల్ సూపరింటెండెంట్ల కార్యాలయాలనుండి లేదా ఈ క్రింది చిరునామానుండి పొందవచ్చును.

కార్యదర్శి, అపెక్స్ 78
పోస్టుమాస్టర్-జనరల్ కార్యాలయం,
ఆంధ్రప్రదేశ్ తపాలా మండలం,
హైదరాబాద్.

వింతలు విశేషాలు

బంగారం - డాలర్లు

అమెరికాలో పోర్ట్‌నాక్స్ అన్నదోట ప్రభుత్వ ఖజానా వుంది. ఈ ఖజానాలో బంగారం నిల్వచేయబడి వుంటుంది. ఈ బంగారం విలువ కనుగుణంగా కరెన్సీ ముద్రించబడుతూంది. ఈ మధ్య 30 సంవత్సరాల అనంతరం మొదటిసారిగా ఖజానాలోకి వచ్చి ప్రజలు చూడవచ్చుఅని ప్రకటించారట. ఇందుకు కారణం లేకపోలేదు. అమెరికాలో ద్రవ్యోల్బణం అంతకంతకూ పెరిగిపోవడంతో, అసలు పోర్ట్‌నాక్స్‌లో ఏమైనా బంగారం వుందా లేదా అని ప్రజలు అనుమానం పడుతున్నారట. సరే లోపలికి వచ్చి చూస్తే ఖజానాలో చాలానే బంగారంవుంది. కాని ప్రజలకు కూడా తెలుసు డాలర్‌లో బంగారపుఅంశ అధికార లెక్కల ప్రకారంచూస్తే నాలుగో వంతు మాత్రమేనని.

* * *

వాహనాలకు వింత ఆంక్షలు

ఆటో మొబైల్ యుగం ప్రారంభమైన తొలి దినాల్లో మోటారు వాహనాలపై ఎన్నో ఆంక్షలు వుండేవట. ఉదాహరణకి టెక్సాస్‌లో 1908లో ఒక చట్టం చేయబడిందట. దీని ప్రకారం, కారువెడుతున్నప్పుడు, అదే రాస్తామీద ఎదురుగుండా గుర్రాలు వస్తూంటే కారుడ్రైవర్ తన కారును రోడ్డు పక్కగా ఆపి దానిమీద పరిసరాల్లో కలిసిపోయే టార్పాలిన్‌ను కప్పవలెను లేకపోతే యీ వింత జంతువుని చూచి గుర్రాలు బెదరవచ్చు. రాత్రిపూట వెడుతున్నప్పుడు హారన్ బాగా వాయిస్తూ నాలుగు రోడ్ల కూడలి దగ్గరా పడేసి నిముషాలు ఆగుతూ వెళ్ళాలి.

* * *

దెయ్యాల జనాభా

బ్రిటన్‌కు చెందిన పెటాఫిజిక్స్ పరిశోధనా సంస్థ ఉనికిలో 457 దెయ్యాలు వున్నట్లు లెక్కగట్టింది. ఈ దెయ్యాల్ని చూసిన ప్రత్యక్ష సాక్షులున్నారట. ఈ 457 దెయ్యాల్లో మగ, ఆడ దెయ్యాలు వున్నాయట. 1933లో దెయ్యాల జనాభా లెక్కలు సేకరించినప్పుడు404దెయ్యాలు వున్నట్టు తేలిందట.

* * *

దొంగతనం చేసిన జడ్జి

జపాన్‌లోని వకుషిమా కోర్టులోన్యాయమూర్తిగా వున్న టోరు సెకిగుచ్ ఇటీవల తన పదవి నుంచి తొలగించ బడ్డారట. ఈ మధ్య ఈయన ఓ సూపర్ మార్కెట్‌కి వెళ్ళి డబ్బు చెల్లించకుండా 10 వేల ఎన్‌లు విలువచేసే వస్తువులు బయటకు తీసుకు వస్తూంటే పట్టుబడ్డారట.

రాష్ట్రస్థాయిలో టూరిస్ట్ కార్పొరేషన్ ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 24

టూరిజం పరిశ్రమను పోత్సహించి అభివృద్ధి పరచడంకోసం రాష్ట్రంలో స్టేట్ టూరిస్ట్ కార్పొరేషన్ అనే కొత్త సంస్థను ఏర్పాటు చేస్తున్నారు. రవాణాశాఖ మంత్రి శ్రీ చొక్కారావు నేడు ఈ విషయం ఒక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, రాష్ట్ర పరిశ్రమల టూరిజంశాఖ, కేంద్ర టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ కలసి యీ కొత్త సంస్థను కావలసిన పెట్టుబడి సమకూరుస్తాయి. యాత్రికులకు యీ మూడు సంస్థలు వేర్వేరుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఇక నుండి కొత్తగా ఏర్పాటు చేస్తున్న కార్పొరేషన్ నిర్వహిస్తుంది. యాత్రికుల కోసం బస్సులు నడపడం, రోడ్డుప్రక్కల విశ్రాంతి మందిరాలను ఏర్పాటుచేయడం మొదలైన కార్యక్రమాలను కొత్త సంస్థ అమలు జరుపుతుంది.

కేరళలోకెల్లా మొదటిసారిగా ఈసంస్థను ఏర్పాటుచేస్తున్నారు.

ప్రముఖ స్వాతంత్ర్య యోధుడుగోగాటేమృతి

పూనా, నవంబర్ 24 (పి.టి.ఐ)

ప్రముఖ స్వాతంత్ర్యోద్యమ యోధుడు, దిగ్భ్రమిస్టు విప్లవకారుడు, ఫెర్గ్యూసన్ కాలేజీ లైబ్రరీలో 1931 లో అనాటి బొంబాయి రాష్ట్ర గవర్నర్‌పై కాల్పులు జరిపిన శ్రీ వాసుదేవ బల్వంత్ గోగాటే నిన్న ఉదయం ఇక్కడ తమ నివాసంలో కాలధర్మం చెందారు.

ఆయన వయస్సు 64 సంవత్సరాలు ఆయన స్వర్గీయ సావర్కార్ ముఖ్యానుయాయులలో శ్రీ గోగాటే న్యాయవాదిగా జీవనం సాగించారు.

వెనుకబడినతనం నిర్మూలించడానికి సమైక్యకృషి

ప్రజలకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పి రంగారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 24

ఆర్థిక, సమాచార శాఖ మంత్రి, శ్రీ పి. రంగారెడ్డి ఇటీవల ఒంగోలులో ప్రసంగిస్తూ ప్రణాళికాయుతమైన నిరంతర కృషి ద్వారాను, ప్రభుత్వ అభ్యుదయకర విధానాలను సమర్థించడం ద్వారాను తమ వెనుకబడిన తనాన్ని నిర్మూలించడంలో కలిసికట్టుగా కృషి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 18వ తేదీన మానికేశ్వరంలో పాఠశాల, పంచాయతీ కార్యాలయం భవనాలకు ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

హరిజనులు, వెనుకబడిన తరగతుల వారికి ఐదువేల ఇండ్లు నిర్మించే 10 కోట్ల రూపాయల ప్రణాళికను గూర్చి ప్రస్తావిస్తూ ఇండ్లు స్వాధీనం చేసుకున్న వారు రుణాలను తిరిగి సక్రమంగా చెల్లించక పోవడంతో యీ ప్రణాళిక చిక్కులను ఎదుర్కొంటున్నదని మంత్రి అన్నారు.

CONGRATULATIONS

TO THE WINNERS OF MID DRAW

MADHYA PRADESH STATE LOTTERY

RESULT OF DRAW HELD ON 21st Nov. 1974

FIRST PRIZE OF Rs. 5,000/-
(ONE IN EACH SERIES)

MM 0275920 NN 0168767
OO 0199530 PP 0150203

SECOND PRIZE OF Rs. 1,000/-
(ONE IN EACH SERIES)

MM 0271193 NN 0188793
OO 0280731 PP 0281966

THIRD PRIZE OF Rs. 500/-
(TWO IN EACH SERIES)

MM 0265243 NN 0268907 OO 0119215 PP 0108975
MM 0139933 NN 0221117 OO 0291429 PP 0137242

LUCKY DIP DRAW FOR AGENTS FOR 62nd DRAW

1st Prize Coupon No 130. IInd Prize Coupon No. 378.

IIIrd Prize Coupon No. 582, 220, 451, 553.
IVth Prize Coupon No 287, 235 414 566, 2, 446, 254, 18.

The result published in the Madhya Pradesh Gazette shall be deemed to be official announcement of the result of the draw.

MAIN DRAW ON 1st DECEMBER, 1974.

ఐక్యరాజ్యసమితి నుండి నిష్క్రమణకు ఇజ్రేల్ బెదరింపు

టెల్‌అవీవ్, నవంబర్ 24 (యు.పి.ఐ)

పాలస్తీనా విమోచనోద్యమ సంస్థకు శాశ్వత పరిగణన, వారి జాతీయ సార్వభౌమ్య సాధనకు ఆమోదం ద్వారా యాసరాజ్య నిర్మూలకు ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ ఆమోదించినచే అయినదని ఇజ్రేల్ సమాచార శాఖ మంత్రి అహరాన్ యారివ్ నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు.

ఐక్యరాజ్యసమితి నుండి వైదొలగే విషయం ఇజ్రేల్ యోచించ వలసి రాగలదని ఆయన హెచ్చరిక చేశారు.

గోలన్ రంగంలో సమితి శాంతి రక్షణ దళాల గడువు పొడుగింపునకు సిరియా నిరాకరించే పక్షంలో పశ్చిమాసియాలో మరోసారి యుద్ధం చెలరేగగలదని ఇజ్రేల్ రక్షణ మంత్రి విమానాన్ పీరెస్ పకటించారు.

పాలస్తీనా అంశం ఏమిటో నిర్వహించకుండా పాలస్తీనా ప్రజల స్వయంనిర్ణయ హక్కును స్వాతంత్ర్యాన్ని అమోదిస్తూ తీర్మానించడం ద్వారా వారు ఆ హక్కులను ఏ విధంగానైనా సాధించుకోవచ్చునని సమితి అంగీకరించినదనీ, ఆవిధంగా ఇజ్రేల్ రాజ్య నిర్మూలనను సమితి ఆమోదించినదనీ ఇజ్రేల్ మంత్రి యారివ్ టెలివిజన్ గోష్ఠిలో ప్రకటించారు

రక్తపుపోటు నివారణ మార్గాలపై ఆయుర్వేద వైద్యుల గోష్ఠి

న్యూఢిల్లీ, నవంబరు 24 (పి.న)

"రక్తపు పోటు" నివారణ మార్గాలపై తర్జుంబడడానికి యావద్దేశం నుండి 200 మంది ప్రముఖ ఆయుర్వేద వైద్యులు ఈ నెల 26, 27లో ఇక్కడ గోష్ఠి కార్యక్రమంలో పాల్గొననున్నారు.

యీ గోష్ఠి కార్యక్రమాన్ని ఆరోగ్య మంత్రి శ్రీ కరణ్‌సింగ్ ప్రారంభిస్తారు. న్యాయశాఖసహాయమంత్రి డాక్టరు సర్తోజనీ మహిషీ ప్రతినిధులను సంబోధిస్తారు

యీ విషయాన్ని ఇంద్రప్రస్థీయ వైద్య సభ కన్వీనరు శ్రీ గోకేలాల్ పత్రికల వారికి తెలియచేస్తూ "రక్తపు పోటు" వ్యాధికాదని శరీరంలో ఏర్పడుతున్న ఎకారాలపరిణామమని ఆధునిక అలోపతీ వైద్య విధానం వలన యీ వికారాలు మరిన్ని కలుగుతాయని అన్నారు.

యీ రక్తపు పోటునివారణకు మార్గాలు అన్వేషించడానికే యీ గోష్ఠి ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

ప్రొగాటూల్స్ ఆఫీసర్ల సంఘ కార్యవర్గం

హైదరాబాద్, నవంబర్ 24 (పి.టి.ఐ)

ప్రొగాటూల్స్ ఆఫీసర్ల సంఘం 10వ వార్షిక సర్వసభ్య సమావేశం ఈనెల22న శ్రీ బి. ఎస్. నాగరాజ్ అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి నివేదిక, ఆదాయ వ్యయాల నివేదికను ఆమోదించిన అనంతరం సమావేశం దిగువ కార్యవర్గాన్ని 1974-75 సంవత్సరానికి ఎన్నుకొన్నది.

శ్రీయుతులు బి. ఎస్. నాగరాజ అధ్యక్షులు, పి. ఎస్. గోవిందరాజ్ ఉపాధ్యక్షులు, సి. సదాశివరెడ్డి కార్యదర్శి, శ్రీ తిరుమలై కోశాధిపతి, మరి ఏడుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

హనన్‌పర్తి చేనేత సహకార సంఘ రజతోత్సవం

వరంగల్, నవంబర్ 24

హనన్‌పర్తి చేనేత సహకార సంఘం రజతోత్సవంఈ నెల 20వ తేదీనజరిగినది. ఈ సందర్భంగా జరిగిన సభకు సంగాధ్యక్షుడు శ్రీ ఆమంచ వెంకటయ్య అధ్యక్షత వహించారు. ఈ రజతోత్సవ సభకు తెలంగాణా చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. శ్రీరాములు, ఉపాధ్యక్షుడు శ్రీ కూచన రాజబీరు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఈగ శ్రీహరి, చేనేతశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీగోపాలకిషన్‌రావు, హైకోర్టు మండలాధికారి శ్రీ యన్. వెంకటస్వామి ప్రభృతులు విచ్చేశారు.

శ్రీ బత్తుల సోమయ్య సభికులకు స్వాగతం చెబుతూ. ఈ సంస్థ స్థాపించిననాటి నుండి నేటివరకు చేనేత పరిశ్రమాభివృద్ధికి ఎంతో కృషిచేసిందని అన్నారు.

తెలంగాణా చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. శ్రీరాములు సభను ప్రారంభిస్తూ ఈ సంస్థ సంక్షేమం కొరకు ఎంతోకృషి చేస్తున్నారనీ తెలంగాణాలో అభివృద్ధిలో ఉన్న సంస్థలో ఇది ఒకటని అన్నారు. శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ పంపిన సందేశాన్ని సంఘ కార్యదర్శి శ్రీ బత్తుల సోమయ్య చదివారు

జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కూచన రాజబీరు మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలో స్థాపించిన చేనేత సహకార సంఘాలలో ఈ సంస్థ మొదటిదనీ, సంస్థ కార్యకర్తల కృషివల్లనే ఇది పురోభివృద్ధిలోకి లాభాలు గడిస్తున్నదనీ, ఇంకా ఈ సంస్థ అభివృద్ధిలోకి రావాలని అన్నారు

తెలంగాణా చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఈగ శ్రీహరి చేనేతవస్త్రాల ఉత్పత్తిలో నవీన పద్ధతులను అవలంబించాలన్నారు.

సహజ సువాసన గల శుద్ధమైన సబ్బు-
మైసూర్ శాండల్ ఇస్తోంది వీరికి అధిక సౌందర్యం



అనిత 16 ఏళ్ల వనిత, ఇప్పుడిప్పుడే పరులదృష్టి వాకర్షించుటలోనున్న అనుభూతిని గ్రహిస్తోంది.
ఆమె వాడే సబ్బు: మైసూర్ శాండల్

22 ఏళ్ల అందాల మాలా పొడుంది త్వరలో చక్కని వధువు
ఆమె వాడే సబ్బు: మైసూర్ శాండల్

ముద్దుపైన పిల్లలిద్దరు 30 ఏళ్ల వలినికి అలంకరణ కనులు తీరిక లేదామెకి.
ఆమె వాడే సబ్బు: మైసూర్ శాండల్

3 సుందరీమణులు అధిక సౌందర్యంతో మెరిసి పోతున్నారంటే దానిలో చర్మానికి పోషకాలనిచ్చే చమురు పదార్థాలే కారణం.

మైసూర్ శాండల్ సబ్బు. మీ చర్మాన్ని నిర్మలంగా, మృదువుగా మరియు మిలమిలా మెరిసేలట్లు వుంచడానికి.

మైసూర్ శాండల్

తయారుచేయువారు:
గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు.
ఏకైక విక్రయ ప్రతినిధులు:
మైసూర్ సేల్స్ ఇంటర్‌నేషనల్ లిమిటెడ్
బెంగుళూరు - బొంబాయి - న్యూఢిల్లీ - కలకత్తా - మద్రాసు - విశాఖపట్నం.

HCA/MSIL/254

CM/S-123.205 R TL

*సిఫారసు చేయబడి - అత్యంత ఉద్ధరి (ధూమపాన్నుల అనుసారం)

Printed by E. R. Pattabhiram B.A. for the Proprietor of The Deccan Chronicle Press, 14 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher K. R. Nanda
Incharge L.M.E.R. Editor Gora Sastry.